ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 03-07- 2026 | సంపుటి: 17, సంచిక: 90, నిజామాబాద్, పేజీలు : 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

# రాజకీయ రగడ

## గురుకుల టెండర్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం



## హరీష్ సహా కీలక నేతలు అరెస్టు

**హైదరాబాద్, జూలై 2 (ప్రజాకలం) :** తెలంగాణలో గురుకులాల టెండర్ల విషయంలో రాజకీయ రగడ రాజుకుంది. ఇందులో భారీ అక్రమాలు జరిగాయని చాలా రోజుల నుంచి బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది వాటితో ఇతర కుంభకోణాలపై కూడా చర్చిద్దామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేశారు. దీనికి ప్రెస్‌క్లబ్‌ను వేదికగా చేసుకున్నారు. అయితే ఉదయం గన్ పార్క్ వద్దకు చేరుకున్న మంత్రులు చర్చకు తాము సిద్ధమని అయికే కేసీర్, హరీష్, కేటీఆర్ రావాలని సూచించారు. దీనికి స్పందించిన బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ వద్దే చర్చిద్దామని ప్రతిసవాల్ చేశారు. అక్కడకు బయల్దేరిన హరీష్ సహా కీలక నేతలను పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో అప్పులు, అభివృద్ధి, కుంభకోణాల చుట్టే రాజకీయం తీరుగుతోంది. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిలో అవినీతి రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది. దీనికి కాంగ్రెస్ కౌంటర్ ఇస్తూ వచ్చింది. బ్రోకర్లకు, డ్రగ్స్ సప్లయర్స్‌కు టెండర్లు కట్టబెట్టారని, తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఎక్కడైనా చర్చకు సిద్ధమని, ముఖ్యమంత్రి వస్తారా అని సవాల్ చేశారు బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్. దీనికి కాంగ్రెస్ నుంచి కూడా అదే స్థాయిలో కౌంటర్ వచ్చింది. కాంగ్రెస్ లీడర్ బల్మూరి వెంకట్ సవాల్ స్వీకరించారు. ప్రెస్‌క్లబ్‌లో చర్చకు రావాలని అన్నారు. అందుకు ప్రవీణ్ కుమార్ సిద్ధమయ్యారు. అయితే ఈ చర్చకు ప్రవీణ్ వస్తే కుదరని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులో ఒకరు రావాలని కాంగ్రెస్ నుంచి డిమాండ్ వచ్చింది. వారు ఎక్కడైనా ప్లేస్ చెబితే తాము చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ మంత్రులు రెడీ అయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ గన్‌పార్క్ వద్దకు వెళ్లి నివాళి అర్పించి బైఠాయించారు. బీఆర్ఎస్ నేతలు ఎప్పుడు ఎక్కడకు పిలిస్తే తాము అక్కడకు వస్తామని అన్నారు. అప్పటికే తెలంగాణ భవన్‌లో రెడీగా ఉన్న కేటీఆర్, హరీష్, ప్రవీణ్‌కుమార్ గన్ పార్క్ వద్దే చర్చిద్దామని అన్నారు. మంత్రుల యాక్షన్‌కు రియాక్షన్‌గా వెంటనే హరీష్, ప్రవీణ్ కుమార్ తమ కారులో గన్‌పార్క్ వద్దకు బయల్దేరారు. గురుకులాల టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని వాటిని మంత్రుల ముందు పెట్టి నిజానిజాలు నిగ్గు తేలుస్తామని పేర్కొన్నారు. అయితే హరీష్, ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు తెలంగాణ భవన్ గేటు దాటక ముందే అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నేతలు మంత్రులు ఉ ఒడే ప్రాంతానికి వెళ్తే శాంతి భద్రతల ఇష్యూ వస్తుందని అందుకే వెళ్లనివ్వబోమని స్పష్టం చేశారు. అయితే తమను మంత్రులే ఆహ్వానించారని, పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచిది కాదని మండిపడ్డారు. అయినా పోలీసులు వారి కాన్వాయ్‌ను ముందుకు కదిలేందుకు అనుమతి ఇవ్వలేదు. కారులో ఉంటూనే గన్‌పార్క్ వద్ద ఉన్న మంత్రులు అజారుద్దీ, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కు హరీష్‌రావు ఫోన్ చేశారు. వాళ్లెవరూ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆ విషయాన్ని మీడియాకు వివరించారు. మంత్రులు సవాల్ చేసి వెనుక నుంచి పోలీసులను అడ్డం పెట్టుకొని

తరువాయి 2వ పేజీలో...

## ఇకపై టీచర్లకూ మధ్యాహ్న భోజనం

### తెలంగాణ గవర్నమెంట్ కీలక నిర్ణయం



- విద్యార్థులతో పాటు టీచర్లు, సిబ్బందికీ ఉచిత అల్పాహారం, భోజనం
- ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలన్నింటిలో అమలు

**హైదరాబాద్, జూలై 2 (ప్రజాకలం) :** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, లెక్చరర్లు, నాన్-టీచింగ్ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి కూడా ఇకపై ఉచిత అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్), మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన తెలంగాణ తొలి 'ఈ-కేబినెట్' సమావేశంలో ఈ మేరకు చారిత్రాత్మక తీర్మానానికి ఆమోదం లభించింది. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రమే మధ్యాహ్న భోజన పథకం అమలవుతుండగా, ఎంపిక చేసిన పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకం కూడా కొనసాగుతోంది. తాజా నిర్ణయంతో ఈ సదుపాయాలను విద్యార్థులతో పాటు అక్కడ విధులు నిర్వహించే ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలల లెక్చరర్లు, నాన్-టీచింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులకు కూడా విస్తరించనున్నారు. ఇందుకు సంబంధించిన అమలు విధానం, మార్గదర్శకాలను సంబంధిత శాఖ

తరువాయి 2వ పేజీలో...

## యూజర్ నేమ్ ఇంకా రాలేదు

### కేంద్రం నోటీసులకు స్పందించిన వాట్సాప్

**న్యూఢిల్లీ:** వాట్సాప్‌లో ప్రవేశపెట్టబోతున్న యూజర్‌నేమ్ ఫీచర్‌పై కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేయడంతో మెటా సంస్థకు చెందిన వాట్సాప్ కీలక వివరణ ఇచ్చింది. ప్రస్తుతం యూజర్‌నేమ్ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురాలేదని, వినియోగదారులు తమకు నచ్చిన యూజర్‌నేమ్‌ను ముందస్తుగా రిజర్వ్ చేసుకునే అవకాశం మాత్రమే కల్పించామని స్పష్టం చేసింది. ఈ ఫీచర్‌ను ఈ ఏడాది చివర్లో దశలవారీగా అమలు చేస్తామని వెల్లడించింది. యూజర్‌నేమ్ ఫీచర్‌తో వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను వెల్లడించకుండా కొత్త వ్యక్తులు, గ్రూపులతో కనెక్ట్ అయ్యే అవకాశం ఉంటుందని తెలిపింది. ఈ ఫీచర్‌తో గోప్యత, భద్రత, నకిలీ ఖాతాలు,

తరువాయి 2వ పేజీలో...

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

### తుది దశలో స్థలాల సేకరణ – దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

### 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల వరకునిర్మాణం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్, జూలై 2 (ప్రజాకలం) :** క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను

తరువాయి 2వ పేజీలో...



## స్కామ్ నిరూపిస్తే.. ముక్కు నేలకురాసి రాజీనామా చేస్తాం

### – మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 2 (ప్రజాకలం) :** గురుకులాల్లో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలపై కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ చర్చకు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు ఎవరు వచ్చినా చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ నేతలవి పచ్చి అబద్ధాలని ఆరోపించారు. మీరు చేసిన వ్యాఖ్యలు నిజమైతే చర్చకు రావాలన్నారు. హాస్టళ్లలో అవినీతి జరిగిందని కేటీఆర్, హరీశ్ రావు, ప్రవీణ్ కుమార్ ఆరోపణలు చేశారని పొన్నం వెల్లడించారు. మాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు.. ప్రజలందరికీ నిజం తెలియాలని మంత్రి స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## కాంగ్రెసోళ్లు పిరికిపందలు

### తెలంగాణభవన్‌లో మంత్రి జూపల్లి కోసం కుర్చీ

**సవాళ్లు విసిరి.. చర్చకు రాక పారిపోతున్న పిరికిపందలు ఈ కాంగ్రెసోళ్లు!**

**మొన్న సీఎం రేవంత్... నేడు మంత్రి జూపల్లి**

**బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ము లేక వెన్నుచూపి పారిపోతున్నారు**

**అన్నీ సక్రమంగా ఉంటే... ఇంత భయమెందుకు?**



**హైదరాబాద్, జూలై 2 (ప్రజాకలం) :** మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్ లో కుర్చీ వేసి వేచి చూస్తున్నానని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి కోసం శాలువాతో సిద్ధంగా ఉన్నా ఆయన రాలేదని కేటీఆర్ సూచించారు. గన్ పార్క్ వద్దకు చర్చకు రావాడానికి తాను సిద్ధం అన్నారు. మేం అక్కడికి వెళ్దామంటే అరెస్టు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ వేచి ఉంటే కాంగ్రెస్ నేతలు తోక ముడిచారని ఎద్దేవా చేశారు. అక్కడ కూర్చొని తొడలు కొడితే ప్రయోజనం ఏంటి?, పొంగులేటి మీద జరిగిన ఈడీ విచారణ ఏమైందో బండి సంజయ్ చెప్పాలి? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ చెప్పారు. ప్రధాని చెప్పినప్పటికీ ఎందుకు చర్య తీసుకోలేదన్నారు. అమృత్ టెండర్లలో అవినీతిపై ఎందుకు విచారణ జరపలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చేతగానోళ్లు ఎందుకు మాట్లాడాలి?, అసలు జూపల్లి కృష్ణారావును అడిగింది ఎవరు?, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి సవాల్ చేస్తే.. సందట్లో సడేమియాలా "నేను వస్తా" అంటూ మధ్యలో దూరింది నువ్వే.. చర్చకు రాకుండా పారిపోయి గన్ పార్క్ కి వెళ్లివి.. పోనీ మేము అక్కడికి వద్దామంటే పోలీసులతో అరెస్ట్ చేయించారని ఫైర్ అయ్యారు.



### కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల డ్రామాలు.. బిగ్ బాస్ షోను తలపిస్తున్నాయ్

**అబద్ధాలకు ఆస్కార్ ఇస్తే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అర్హులే**

**హైదరాబాద్, జూలై 2 (ప్రజాకలం) :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై మరోసారి విమర్శలు సంధించారు. మీ డ్రామాలు చూస్తుంటే టీవీషోను తలపిస్తోందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నటన అద్భుతం అన్నారు. ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...

### పదేళ్లలో ఇండియాలో 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులకు

## జపాన్‌తో ఒప్పందం

### 120 ఒప్పందాలు.. వెల్లడించిన మోదీ



**న్యూఢిల్లీ :** ఇండియా-జపాన్ మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు మెరుగుపడనున్నాయి. ఈ మేరకు రాబోయే పదేళ్లలో ఇరు దేశాల మధ్య 10 ట్రిలియన్ యెన్ల (దాదాపు 6 లక్షల కోట్ల రూపాయలు) పెట్టుబడులు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని సనాయె తకాచి ఇండియాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రధాని మోదీతో ఢిల్లీలో భేటీ అయ్యారు. అక్కడి హైదరాబాద్ భవన్‌లో మోదీ, సనాయే తకైచి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య అంశాలకు సంబంధించి 120 వరకు ఒప్పందాలు కుదిరాయి.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



# రాజకీయ రగడ

మొదటి పేజీ తరువాయి...

తప్పించుకొని పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారికి నిజంగానే తప్పు చేయలేదని కాన్ఫిడెన్స్ ఉంటే తమకు అనుమతి ఇవ్వాలని సవాల్ చేశారు. వాహనాలను వదలకపోవడంతో హరీష్ రావు కారు దిగి కాలినడకన వెళ్లేందుకు యత్నించారు. ఆయన్ని మిగతా నేతలు అనుసరించే ప్రయత్నం చేశారు. అయితే వెంటనే పోలీసులు అలర్ట్ అయ్యారు. హరీష్‌రావుతోపాటు మిగతా నేతలను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి తరలించేశారు. ఈ క్రమంలో వారిని తరలించే వాహనాలను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదుపులోకి తీసుకున్న తర్వాత హరీష్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. మంత్రుల వద్ద విషయం లేదని అందుకే పోలీసులను అడ్డం పెట్టుకొని పారిపోయాదని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారని, అయినా సరే దీన్ని ఇక్కడితే వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని ఎండగడతామని అన్నారు. వారి అవినీతి ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

**పారిపోయారన్న కేటీఆర్**

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది. ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారుతెలంగాణ అప్పులు, అవినీతి అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న సవాళ్ల రాజకీయం ఇంకా సద్దుమణగలేదు. చాలా సార్లు ఇలాంటి సవాళ్లు చేసి తప్పించుకొని పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సవాళ్లు చేసి పోరిపోయిన ప్రభుత్వం దీన్నిపై అసెంబ్లీలోనైనా చర్చించాలని డిమాండ్ చేశారు. అక్కడైతే స్పీకర్ వాళ్లకు రక్షణగా ఉంటారని అన్నారు. తమకు ఎలాంటి అడ్డంకులు లేకుండా గంట మైకు ఇచ్చి వారు ఎన్ని గంటలైనా మాట్లాడుకోవచ్చని అన్నారు. సవాల్ చేసింది వారేనని, పారిపోయంది కూడా వారేనని అన్నారు. తెలంగాణను అప్పుల్లో ముంచి ప్రభుత్వాన్ని అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దీనిపై ఎక్కడైనా చర్చకు కేసీఆర్ వస్తే సిద్ధమని సవాల్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము కూడా సిద్ధమని ప్రకటించారు. టైం, ప్లేస్ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము చేసినవి, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినవి చర్చిద్దామని అన్నారు. అయితే దీనికి స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కేటీఆర్‌తో చర్చించేందుకు తాను సిద్ధమని వెల్లడించారు. ఎక్కడో ఎందుకు తెలంగాణ భవన్‌కే వస్తానని కూడా ప్రకటించారు. గురువారం ఉదయం 11 గంటలకు చర్చిద్దామని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్‌ను సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయమే కేటీఆర్, హరీష్‌రావు లెక్కలతో తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఇంతలో గన్‌పార్క్ వద్దకు చర్చకు రమ్మని మంత్రులు పిలవడంతో హరీష్‌రావు అక్కడకు వెళ్లారు. కానీ కేటీఆర్ మాత్రం జూపల్లి కోసం ఎదురు చూశారు. పన్నెండున్నర దాటిన జూపల్లి రాకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ మీడియా ముందుకు వచ్చారు. మంత్రి కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి శాలువా కూడా రెడీ చేశామని, యినా ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. అప్పులు అభివృద్ధిపై చర్చిద్దామని సవాల్ చేసి వస్తానని చెప్పిన మంత్రి పారిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వంలో మంత్రులకు, ముఖ్యమంత్రికి ఇదొక అలవాటుగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు తాము స్పందిస్తే మధ్యలో మంత్రి జూపల్లి జోక్యం చేసుకున్నారని, సరే ఆయనైనా వస్తారని అనుకుంటే తోకముడిచారని కేటీఆర్ మండిపడ్డారు. తనకు తానుగానే తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పారని, ఇప్పుడు గన్ పార్క్ అంటూ మాట మార్చారని చెప్పారు. అక్కడకు వెళ్తే చార్మినార్ అంటారని ఎద్దేవా చేశారు.

# ఇకపై టీచర్లకూ మధ్యాహ్న భోజనం

మొదటి పేజీ తరువాయి...

త్వరలో విడుదల చేయనుంది. ఈ నిర్ణయం ద్వారా ఉపాధ్యాయులు పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థులతో కలిసి భోజనం చేసే అవకాశం ఏర్పడనుంది. దీంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల అందుబాటు పెరగడంతో పాటు విద్యార్థులతో మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. భోజనం కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం తగ్గడం వల్ల బోధన సమయాన్ని మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమానత్వం, పరిశుభ్రత, పోషకాహారంపై మరింత శ్రద్ధ పెరుగుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. పాఠశాలల్లో నాణ్యమైన విద్యా వాతావరణం నెలకొల్పడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం కీలకంగా మారుతుందని విద్యాశాఖ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యా రంగ ఉద్యోగులు, విద్యావేత్తలు స్వాగతించారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఇది ఒక ముందడుగని వారు పేర్కొంటున్నారు. అమలుకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు వెలువడిన తర్వాత ఈ పథకం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అమల్లోకి రానుంది.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

మొదటి పేజీ తరువాయి...

గురువారం నాడు మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రతి పేద కుటుంబానికి ఇల్లు" అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు.

ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు.

పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

**బిఆర్ఎస్ గూండాగిరికి భయపడేది లేదు**

రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గూండా గిరికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడేది లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై స్పందించారు. కోట్లాది రూపాయిలు కొల్లగొట్టిన బిఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలోనే ఉన్నాం లేదా మళ్లీ అధికారంలోకి వస్తామనే భ్రమతో మాట్లాడుతున్నారు. వారి అవినీతి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు. అయినా ఇంకా అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటూ ఈ ప్రభుత్వంపై గుడ్డకాల్చి వేసినట్లు మాట్లాడుతున్నారు.

గత పదేళ్లలో వారు అంటించుకున్నబురదను ఇప్పటి ప్రభుత్వానికి లేదా మంత్రులకు అంటించాలని చూస్తున్నారు. ఐదేళ్ల పాలనకు ప్రజలు కాంగ్రెస్ కు అధికారమిస్తే మతి భ్రమించి రెండున్నరేళ్లకే గద్దె దిగమని డిమాండ్ చేయడం హాస్యాస్పదం. ఈ రెండున్నర సంవత్సరాలలో ఏం జరిగిందో ఎలాంటి తీర్పులు వచ్చాయో రాష్ట్రప్రజలకు, దేశానికి తెలుసు.

ఏ శాఖ అయినా సరే పిలిచిన టెండర్ మొత్తం కంటే మూడు నాలుగు రెట్లు అవినీతి జరిగిందని ఆరోపించడం వారి అవివేకానికి నిదర్శనం. ఇలాగే వారి ప్రవర్తన కొనసాగితే రానున్న కాలంలో వారికి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. మీ సవాల్ ను స్వీకరించి మా మంత్రులు వస్తే మీరు రాకుండా పరారయ్యారు. మా మంత్రులు అక్కడే గంట వరకూ వేచి చూసి మీడియాతో మాట్లాడి వచ్చారు. అసెంబ్లీ లో కూడా మీరు ఏం మాట్లాడతారో మాకు తెలుసు. దానికి కూడా తేదీని ఖరారు చేస్తాం.. అని పొంగులేటి అన్నారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల డ్రామాలు..

# బిగ్ బాస్ షోను తలపిస్తున్నాయ్

మొదటి పేజీ తరువాయి...

అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అర్హులేనని చమత్కరించారు. ప్రజలు మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారని కేంద్రమంత్రి మండిపడ్డారు. బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో డేట్, టైం, వేదిక చెబుతామని సూచించారు. గురుకులాల టెండర్లు, అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రండి అని బండి సంజయ్ ఇరు పార్టీ నేతలకు సవాల్ విసిరారు. ప్రజల పశ్నలకు జవాబిచ్చేందుకు మీరు సిద్ధమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలు ప్రజల ముందుంచేందుకు తాము సిద్ధమన్నారు. "నేడు కాంగ్రెస్, దీ=హా పార్టీల మధ్య జరుగుతున్న వ్యవహారాలను చూస్తుంటే 'బిగ్ బాస్' రియాలిటీ షోను చూస్తున్నట్లుగా అనిపిస్తోంది. వారు కెమెరాల ముందు గొడవ పడుతున్నట్లు నటిస్తారు, కానీ కీలక సమయాల్లో మాత్రం ఒకరికొకరు అండగా నిలుస్తారు. ఇదే వారి అసలు స్క్రిప్ట్. ఈ రాజకీయ నాటకాలు ఇక చాలు. ఈ పార్టీలతో బహిరంగ చర్చకు వేదికను సిద్ధం చేయాల్సిందిగా నేను వ్యక్తిగతంగా బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావును కోరుతున్నాను. గురుకుల పాఠశాలల టెండర్లు, తెలంగాణపై పెరుగుతున్న అప్పుల భారం, అవినీతి, పాలనా వైఫల్యాల గురించి కాంగ్రెస్, BRS పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాలి. వాస్తవాలతో ఈ రెండు పార్టీల బాగోతాన్ని దీజీా బయటపెడుతుంది. అలాగే, ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణ వృద్ధి, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందించిన విశేష కృషిని కూడా ప్రజల ముందు ఉంచుతుంది. కాంగ్రెస్-BRS పార్టీలను 'డబుల్ ఎలిమినేషన్' చేయడానికి, 'డబుల్ ఇంజిన్' దీజీా ప్రభుత్వాన్ని ఆహ్వానించడానికి తెలంగాణ సిద్ధంగా ఉంది." అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# పదేళ్లలో ఇండియాలో 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులకు జపాన్‌తో ఒప్పందం

మొదటి పేజీ తరువాయి...

దీనిలో భాగంగా రాబోయే పదేళ్లలో రెండు దేశాల మధ్య 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులకు అవకాశం ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం జపాన్ కంపెనీలు ఇండియాలో తమ పెట్టుబడులను పెంచుకుంటాయి. ఇండియాలో పని చేస్తున్న కంపెనీలు తమ పెట్టుబడుల్ని పెంచుకుంటాయి. కొత్త కంపెనీలు కూడా వస్తాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. "ఇండియా–జపాన్ మధ్య భాగస్వామ్యం నెమ్మదిగా బలపడుతోంది. ఏడాది కాలంగా రెండు దేశాల మధ్య వ్యాపారాలకు సంబంధించి 120 ఒప్పందాలు కుదిరాయి. ఇండియాలోకి 10 బిలియన్ డాలర్ల జపాన్ పెట్టుబడులు వస్తాయి. ఈ రోజు కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా మరిన్ని పెట్టుబడులకు అవకాశం ఉంది. రాబోయే పదేళ్లలో జపాన్ నుంచి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా లక్ష్యం. భారత్ నిత్యం తీసుకొస్తున్న సంస్కరణలు పెట్టుబడుల్ని తీసుకొస్తున్నాయి. వ్యాపార అవకాశాల్ని వృద్ధి చేస్తున్నాయి. జపాన్ కంపెనీలు కూడా లబ్ధి పొందుతున్నాయి. జపాన్ ప్రధాని తకైచి భారత పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య అధ్యాయం మొదలవుతోంది.

ఇండియా, జపాన్‌లు ప్రపంచంలోనే అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థలు. స్వేచ్ఛ, సమృద్ధి, ఇండో–పసిఫిక్ రూల్స్ ఆధారిత విధానాలు మా ప్రాధాన్యం. ఈ రోజు ఎన్నో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాం. సాంకేతిక అంశాల్లో భాగస్వామ్యం రెండుదేశాల మధ్య బలమైన సహకారానికి పునాదివేస్తుందని నేను, తకైచి నమ్ముతున్నాం" అంటూ మోదీ వ్యాఖ్యానించారు. బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, న్యూక్లియర్ ఎనర్జీ వంటి వాటిలో కూడా సహకారం అందించుకుంటామని మోదీ అన్నారు.

# స్కామ్ నిరూపిస్తే.. ముక్కు నేలకురాసి రాజీనామా చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎవరు వచ్చినా మేం చర్చకు సిద్ధమని తేల్చిచెప్పారు. మొత్తం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరిపామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. నాలుగు శాఖల ఆధ్వర్యంలో పారదర్శకంగా టెండర్లు పిలిచామని తెలిపారు. టెండర్లలో ఎవరైనా పాల్గొనవచ్చనే అనే విషయం తెలియదా? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు బాగుపడుతుంటే తట్టుకోలేకపోతున్నారని మంత్రి ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులే చర్చకు రావాలని కోరుతున్నామని వెల్లడించారు. పదేళ్లుగా బీఆర్ఎస్ చేసిన ప్రొక్యూర్ మెంట్ పై చర్చకు సిద్ధమన్నారు. అధికారిగా పనిచేసిన ప్రవీణ్ కుమార్ కూడా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరో, ఏదో తప్పుడు సమాచారం ఇస్తే దానిపై మాట్లాడవద్దని సూచించారు. మా దగ్గర రికార్డులన్నీ ఉన్నాయి.. చెప్పేందుకు సిద్ధమని తేల్చిచెప్పారు. చర్చల కోసం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మిమ్మల్ని పిలవడం లేదన్నారు. మీవద్ద ఏమైనా ఆధారాలుంటే చూపించాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. బట్ట కాల్చి ముఖంపై వేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటేనని చురకలంటించారు. "మేం తప్పు చేసినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం"అని పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. 'తాడూ బొంగరం లేనివాళ్లతో చర్చించం.. ఎమ్మెల్యేలే రావాలి. హాస్టల్ పిల్లలకు కాస్మెటిక్ ఛార్జీలు పెంచాం.. వారి సంక్షేమం మా బాధ్యత, నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం.. జాగ్రత్త' అని పొన్నం ప్రభాకర్ మెచ్చరించారు. అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్ కు సవాల్ విసురుతున్నామని మంత్రి వెల్లడించారు.

# యూజర్ నేమ్ ఇంకా రాలేదు

మొదటి పేజీ తరువాయి...

మోసాలు వంటి అంశాలపై వస్తున్న సందేహాలకు ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చింది.

**యూజర్‌నేమ్ తప్పనిసరి కాదు..**

యూజర్‌నేమ్‌ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సృష్టించాల్సిన అవసరం లేదని వాట్సాప్ తెలిపింది. ఇది పూర్తిగా వారి ఇష్టమని పేర్కొంది.

**కొన్ని యూజర్‌నేమ్‌లు ఎందుకు అందుబాటులో ఉండవు?**

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఇప్పటికే ఉన్న యూజర్‌నేమ్‌లు ఆయా ఖాతాదారుల కోసం రిజర్వ్ చేయబడతాయని వాట్సాప్ తెలిపింది. అలాగే ప్రముఖులు, ప్రభుత్వ సంస్థలు, సెలబ్రిటీలు, మెటా వెరిఫైడ్ ఖాతాలకు సంబంధించిన పేర్లు, వాటి వేరియేషన్లు కూడా దుర్వినియోగానికి గురి కాకుండా రక్షిస్తామని పేర్కొంది. ఒకవేళ సాధారణ పేరు ఇప్పటికే మరొకరు తీసుకున్నట్లయితే, ప్రత్యామ్నాయ యూజర్‌నేమ్‌లను సూచించే జనరేటర్‌ను ఉపయోగించుకోవచ్చని తెలిపింది.

**నకిలీ ఖాతాలపై ప్రత్యేక చర్యలు**

తన యూజర్‌నేమ్‌కు దగ్గరగా మరో వ్యక్తి పేరు సృష్టించి మోసాలకు పాల్పడితే ఎలా అనే ప్రశ్నకు వాట్సావ్ స్పందించింది. యూజర్‌నేమ్‌లను సెర్చ్ చేసే అవకాశం ఉండదని స్పష్టం చేసింది. యూజర్‌నేమ్ ఆధారంగా సందేశాలు పంపే ఫీచర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత, కొత్త వ్యక్తి నుంచి మెసేజ్ వస్తే అతని దేశం, ఖాతా వివరాలు, భద్రతా హెచ్చరికలు చూపిస్తామని తెలిపింది. ఇప్పటికే ఉన్న బ్లాక్, రిపోర్ట్ వంటి భద్రతా చర్యలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొంది.

**యూజర్‌నేమ్ కీతో అదనపు భద్రత**

యూజర్‌నేమ్‌తో పాటు 'యూజర్‌నేమ్ కీ' అనే అదనపు భద్రతా వ్యవస్థను కూడా ప్రవేశపెడుతున్నట్లు వాట్సాప్ వెల్లడించింది. దీన్ని యాక్టివేట్ చేసుకుంటే, అవతలి వ్యక్తికి యూజర్‌నేమ్‌తో పాటు కీ కూడా తెలిసి ఉండాల్సి ఉంటుంది. అవసరమైతే ఈ కీని ఎప్పుడైనా మార్చుకునే అవకాశం ఉంటుందని తెలిపింది.

**ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యూజర్‌నేమ్‌లకు లింక్..**

ఫేస్‌బుక్ లేదా ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న అదే యూజర్‌నేమ్‌ను వాట్సాప్‌లో కూడా ఉపయోగించాలనుకునే వారు ముందుగా ఆ ఖాతాలను లింక్ చేసి యాజమాన్యాన్ని నిర్ధారించుకోవాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం కావాలంటే ఆ ఖాతాలను అన్‌లింక్ చేసుకునే అవకాశం కూడా ఉంటుందని వెల్లడించింది.

**కేంద్రం నోటీసు..** యూజర్‌నేమ్ ఫీచర్ అమలుతో నకిలీ గుర్తింపులు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆర్థిక మోసాలు పెరిగే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వ అధికారులు, ఆర్థిక సంస్థలు, ప్రజాప్రతినిధుల పేర్లతో పోలిన యూజర్‌నేమ్‌లను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని పేర్కొంటూ ప్రభుత్వంతో సంప్రదింపులు పూర్తయ్యే వరకు ఈ ఫీచర్‌ను అమలు చేయొద్దని వాట్సాప్‌ను ఆదేశించింది. అలాగే ఫీచర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, భద్రతా చర్యలపై మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని నోటీసు జారీ చేసింది.

దీనిపై స్పందించిన వాట్సాప్ ప్రతినిధి ప్రస్తుతం యూజర్‌నేమ్‌లను రిజర్వ్ చేసుకునే అవకాశం మాత్రమే కల్పించామని, యూజర్‌నేమ్ ఆధారంగా మెసేజింగ్ సేవ ఇంకా ప్రారంభం కాలేదని స్పష్టం చేశారు. ప్రముఖులు, ప్రభుత్వ సంస్థలు, సెలబ్రిటీలు, మెటా వెరిఫైడ్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్‌లను వారి అసలు యజమానుల కోసమే రిజర్వ్ చేసినట్లు తెలిపారు. అలాగే యూజర్‌నేమ్‌ను కచ్చితంగా తెలుసుకోవాల్సిన విధానం, యూజర్‌నేమ్ కీ, అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపు, మోసాల నివారణ వంటి పలు భద్రతా చర్యలను అమలు చేస్తున్నట్లు వివరించారు. వాట్సాప్‌ను ఉపయోగించడానికి మొబైల్ నంబర్ తప్పనిసరిగా కొనసాగుతుందని కూడా స్పష్టం చేశారు.

# సర్పంచులకు తహసీల్దార్' సర్' పై అవగాహన కార్యక్రమం

గొల్లపల్లి జూలై 02 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో 'సర్ 'పై మండల సర్పంచులకు తహసీల్దార్ మజీద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మజీద్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ, గణన ఫారాల పంపిణీ, ఫారాలను సక్రమంగా పూరించడం, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చడం, అనర్హుల వివరాలను గుర్తించి వాటి అంశాలపై సమగ్రంగా వివరణ, ఫారం పూరించడంపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో బి ఎల్ ఓ లకు సర్పంచులు, వివిధ రాజకీయ నాయకులు, బి ఎల్ ఏ లు, గ్రామ యువత పూర్తి సహకారం అందించి పూరించిన గణన ఫారంలను నిర్ణిత గడువులోగా బి ఎల్ ఓ లకు ఈ నెల 24 వరకు నిర్ణిత గడువులోగా అందజేయాలని,పూర్తి చేసిన గణన పత్రాలను సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేయని



యెడల ఈ నెల 31 న డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో వారి పేర్లు నమోదు కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# అయినవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నకర కంటి మోహన్ గౌడ్ ఎన్నిక



అయినవోలు, జూలై 2:–(ప్రజా కలం ప్రతినిధి)

అయినవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన నకరకంటి మోహన్ గౌడ్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోహన్నా గౌడ్ నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు పార్టీ శ్రేణులను ఐక్యంగా నడిపిస్తూ ప్రజలకు మరింత చేరువ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే కె. నాగరాజు సహాయ సహకారాలు, ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసి, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మరింత సేవ అందించి, పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేయాలని కోరుతూ మరోసారి ఎన్. మోహన్ గౌడ్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# రికార్డులు అప్పగించని కార్యదర్శిపై వేటు

## - ఎస్.డి.అమ్జద్ పాషాను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,జూలై 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.డి.అమ్జద్ పాషాను సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామపంచాయతీ,పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామపంచాయతీలలో విధులు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామ పంచాయతీల రికార్డులను ఇప్పటివరకు అప్పగించకపోవడంతో పాటు విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు మండల పంచాయతీ అధికారులు నివేదించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విషయమై పలుమార్లు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఫోన్ ద్వారా మూడు రోజుల గడువు ఇచ్చి పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీ పూర్తి రికార్డులను అప్పగించాలని ఆదేశించినప్పటికీ,సంబంధిత పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని,ఎలాంటి వివరణ కూడా సమర్పించలేదని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ రికార్డులను అప్పగించకపోవడం,ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం,విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అందుబాటులో ఉన్న నివేదికలు, సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం ఎస్.డి.అమ్జద్ పాషాను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.సస్పెన్షన్ కాలంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి ప్రధాన కార్యాలయంగా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీ నిర్ణయించినట్లు,జిల్లా పంచాయతీ అధికారి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వీడరాదని,నిబంధనల ప్రకారం జీవనభృతి చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రామగుండం ఐటిఐలో ప్రవేశాలకు గడువు పెంపు

## - జూలై 10 వరకు అవకాశం




పెద్దపల్లి,జూలై 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలోని రామగుండం ప్రభుత్వ ఐటీఐ,ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల గడువును జూలై 10 వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఉపాధి శిక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలనిhttps:// iti.telangana.gov.in వెబ్సైట్ ద్వారా జూలై 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు తమ ఎస్ఎస్‌సీ మెమో,కుల ధ్రువీకరణ పత్రం,బోనాఫైడ్ వంటి అన్ని సర్టిఫికేట్‌లను స్పష్టంగా స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని ఆధార్‌లో పేరు పుట్టిన తేదీ ఎస్ఎస్‌సీ మెమో ప్రకారం ఉండాలని సూచించారు.ఎలక్ట్రీషియన్, ఫిట్టర్,మెకానిక్ డీజిల్,డ్రాఫ్ట్స్‌మన్ సివిల్,కోపా,ఏటీసీ ట్రేడ్లు ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్,సీఎన్‌సీ మెషీనింగ్ టెక్నీషియన్,ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్,మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్.కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు,ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకోవాలని,మరింత సమాచారం కోసం కార్యాలయ పనివేళల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు నేరుగా రామగుండం ప్రభుత్వ ఐటీఐ,ఏటీసీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని, రామగుండం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లక్ష్యానికి మించి ఆయిల్ పామ్ పంటలను

# సాగు చేసేలా చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జూలై 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)



జిల్లాలో లక్ష్యానికి మించి ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంపుదలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన 1600 ఎకరాలకు మించి ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేలా చొరవ చూపాలన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు మిగతా పంటలకు, ఆయిల్ పామ్ పంటలు పండిస్తే కలిగే ప్రయోజనాల మధ్య వ్యత్యాసాలను వివరించాలన్నారు. పెట్టుబడి, శ్రమ, సాగునీరు, రాబడి వంటి లాభాలను రైతులకు తెలియజేయాలన్నారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సాగు విస్తీర్ణాన్ని పెంచాలని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహిస్తుందని అన్నారు. మండలాల వారిగా వ్యవసాయ శాఖ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు అంజిప్రసాద్, రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు

# వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ - ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 2 (ప్రజాకలం)

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి అర్బన్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సెంటర్‌తో పాటు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యగుట్ట వద్ద నిర్మిస్తున్న హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ప్రహరీ, రహదారి వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. అనంతరం మెట్‌పల్లి పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు కల్పించాలని సూచించారు. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి, కోరుట్ల ఆర్డీఓలు నరసింహారావు, జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) సుజాత, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## - అడిషనల్ కలెక్టర్ బి. రాజగౌడ్

జగిత్యాల ప్రతినిధి జులై 2 (ప్రజాకలం)

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో అమలవుతున్న అమృత్ 2.0 అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ బి. రాజగౌడ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన, చిల్డ్రన్స్ పార్కును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. పార్కు అభివృద్ధి పనులు నిర్దేశిత వేగంతో సాగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన అడిషనల్ కలెక్టర్, పనులు ఆలస్యం చేసిన సంబంధిత కాంట్రాక్టర్‌కు వెంటనే నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రాయికల్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పట్టణంలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ



ఇళ్ల పథకం అమలు, లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేసి ప్రజలకు సకాలంలో ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ బి. రాజగౌడ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రజలు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి



## - జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత

జగిత్యాల ప్రతినిధి జూలై 2 (ప్రజాకలం)

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు.

గురువారం కొడిమ్యాల మండలం శనివారంపేట గ్రామంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారాల పంపిణీ, వివరాల నమోదు, ఓటర్లకు అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని ఆదేశించారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారాన్ని అందించాలని కోరారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసర్వే--రీ సర్వే కార్యక్రమంలో భాగంగా శనివారంపేట గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 1923 నిబంధనలు, భూముల రీ-సర్వే విధానం, సర్వే ప్రక్రియపై రైతులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, భూమి కొలతల ఏడీ కిషన్ ప్రసాద్, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వేగవంతమైన సేవలు అందించండి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జూలై 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రజలకు వేగవంతమైన,పారదర్శక సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,ఆర్టీవో కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు,రోజువారీగా బుక్ అవుతున్న స్లాట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు,ఇతర సేవల జారీ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సేవలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని, సేవల అందింపులో ఎలాంటి జాప్యం, అక్రమాలకు తావు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ప్రతిరోజు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల వివరాలను పరిశీలించారు.రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు అధిక సమయం వేచి ఉండకుండా వారి పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు



అందించాలని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం తాజాగా సవరించిన మార్కెట్ విలువల ప్రకారం,ప్రతి రిజిస్ట్రేషన్‌ను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజా సేవలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలని,కార్యాలయాల్లో ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది,ఆర్టీవో కార్యాలయ సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,జూలై 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రామగుండం- గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ సెంటర్,అన్ని వార్డులు, ఇన్‌పేషెంట్ విభాగం, ప్రయోగశాలలు,ఎక్స్‌రే విభాగం,ఆసుపత్రి ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు,పారిశుద్ధ్య నిర్వహణ,అందుబాటు లో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ఎక్స్‌రే పరీక్షల నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు.ప్రస్తుతం ఉన్న లిఫ్ట్‌ను మాన్యువల్ ఆపరేషన్ విధానంలోకి మార్చేందుకు తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే ఆసుపత్రిలో కొత్త లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా ఆరు గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆసుపత్రికి అవసరమైన రెండు ఫ్యూమిగేటర్లు,రెండు కంప్యూటర్లు,రెండు రిఫ్రిజిరేటర్లు, ప్రయోగశాలకు ఐదు యూపీఎస్‌లు,ఒక ప్రింటర్ కొనుగోలు చేసేలా టీఎస్ఎంఎస్ఐడీసీ ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆసుపత్రిలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు, ఆర్ఎంఓ కృపా బాయి,వైద్యులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల

# నమోదును పెంచాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,జూలై 02 (ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి,34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.



గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.జీరో నమోదు,15 లేదా అంతకంటే తక్కువ విద్యార్థుల నమోదు ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా,సంబంధిత పాఠశాలలు వెంటనే డ్రాప్‌బాక్స్‌లో స్వీకరించి సకాలంలో క్లియర్ చేయాలని స్పష్టం చేశారు.డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు.ఉపాధ్యాయులందరూ ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు లేదా ఆన్ డ్యూటీ ని తప్పనిసరిగా నమోదు చేయాలని,సెలవులో ఉన్న ఉపాధ్యాయుల దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిశీలించి ఆమోదించడం లేదా తిరస్కరించడం చేయాలని సూచించారు.ఎఫ్ఆర్ఎస్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి,హాజరు నమోదులో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారి మల్లేష్ గౌడ్,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## దిశ కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని

# నివేదికలు సిద్ధం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జూలై 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

రేపటి దిశ కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని నివేదికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.



కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం కలెక్టర్ దిశ కమిటీ సమావేశ నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంబంధిత ప్రజాప్రతినిధులందరికీ దిశ కమిటీ సమావేశానికి సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రతి అధికారి వారి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలు పొందిన లబ్ధి వివరాల నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. నివేదికలు పారదర్శకంగా ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, పథకాల వివరాలను సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
శుక్రవారం, జూలై 3, 2026

## అటు మణిపూర్..ఇటు బెంగాల్

మణిపూర్ సమస్య గత మూడేళ్లుగా జాతీయ చర్చల్లో ముందు వరుసలో ఉంది. మీడియా దానిని విస్తృతంగా కవర్ చేసి, కేంద్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వాన్ని దోషిగా చూపించేందుకు అనేక కోణాల నుంచి ప్రచారం చేసింది. అయితే ఇప్పుడు ఆ ప్రస్తావన దాదాపు మాయమైంది. ఇది యాదృచ్ఛికం కాదు. భద్రతా దళాలు నిరంతరంగా ఉగ్రవాద ఏరివేత కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, మీడియా ఆ సాధనలను నిశ్శబ్దంగా వదిలేసింది. ఇది మీడియా కవరేజ్‌లో ఉన్న ఎంపికాత్మక విధానాన్ని స్పష్టం చేస్తుంది. మొదట్లో మణిపూర్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలు, జాతి ఉద్రిక్తతలు, స్థానభ్రంశం చెందిన కుటుంబాల కథనాలు రోజూ మీడియాలో నిండి ఉండేవి. కేంద్ర ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోలేదని, శాంతి ప్రక్రియ విఫలమైందని విమర్శలు వెల్లువెత్తాయి. ఇది రాజకీయ వ్యూహంగా మారి, ప్రభుత్వాన్ని దోషిగా చూపించేందుకు ఉపయోగపడింది. ఇప్పుడు పరిస్థితి మారింది. భద్రతా దళాలు సమర్థవంతంగా పని చేస్తున్నప్పటికీ, ఆ వార్తలు ప్రధాన మీడియాలో కనిపించడం లేదు. ఇది "వార్తలు ఎప్పుడు ముఖ్యం అవుతాయి?" అనే ప్రశ్నను లేవనెత్తుతుంది. హింస తగ్గినప్పుడు లేదా ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకున్నప్పుడు కవరేజ్ తగ్గడం సాధారణం కాదు. ఇది మీడియా యొక్క ఎంపికాత్మక విధానాన్ని, రాజకీయ వ్యూహాలను ప్రతిబింబిస్తుంది. మణిపూర్‌లో ఉగ్రవాద ఏరివేత పూర్తి స్థాయిలో కొనసాగుతోంది. ఇటీవల మణిపూర్ పోలీస్, కేంద్ర సాయుధ బలగాలు (సీఆర్పీఎఫ్, కోబ్రా, ఆర్ఏఎఫ్, అస్సాం రైఫిల్స్) కలిసి ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, కాక్‌చింగ్, బిష్ణుపూర్ తదితర ప్రాంతాల్లో ఉగ్రవాదుల హైడౌట్లపై దాడులు, శోధన కార్యకలాపాలు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 86 ఆయుధాలు, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, యుద్ధ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఇది ఉగ్రవాదుల సామర్థ్యాన్ని గణనీయంగా దెబ్బతీసే చర్య. ఇటువంటి ఆపరేషన్లు కేవలం ఒక్కసారి కాక, నిరంతరంగా జరుగుతున్నాయి. ఇవి రాష్ట్రంలో శాంతి, భద్రతను పునరుద్ధరించేందుకు కీలకం. ఇంతటి సాధనలు ఉన్నప్పటికీ మీడియా దృష్టి మరలలేదు. ఉగ్రవాదులు ఇంకా మణిపూర్ వాసులను భయపెట్టడం, అశాంతి సృష్టించడం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా కుకీ సముదాయం మీద దాడులు, బెదిరింపులు నివేదించబడుతున్నాయి. ఇది రాష్ట్రంలోని సాధారణ ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తోంది. ఉగ్రవాదులు ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచి ఉంచడం, దాడులు చేయడం ద్వారా శాంతి ప్రక్రియకు అడ్డంకి కలిగిస్తున్నారు. భద్రతా దళాలు ఈ ముప్పును తట్టుకోవడానికి, ఉగ్రవాదులను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. కానీ ఇది ఒక్కటే సరిపోదు. రాజకీయ సంవాదం, సమన్వయం కూడా అవసరం. మణిపూర్ సమస్య మూలాలు జాతి ఉద్రిక్తతలు, భూమి, ఎస్టీ హోదా వంటి సమస్యలలో ఉన్నాయి. రెండు వర్గాల మధ్య హింస జరిగింది. దీనిలో ఉగ్రవాద సంస్థలు రెండు వైపుల నుంచి కూడా పాల్గొన్నాయి. కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాలను మోహరించి, ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా పరిస్థితిని నియంత్రించేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవలి ఆయుధ స్వాధీనాలు ఈ ప్రయత్నాల సాఫల్యాన్ని చూపుతున్నాయి. మరోవైపు, మీడియా ప్రారంభంలో హింసను, ప్రభుత్వ వైఫల్యాలను హైలైట్ చేసింది. ఇప్పుడు భద్రతా దళాల సాధనలు, ఉగ్రవాదులపై ఏరివేతలు జరుగుతున్నప్పటికీ నిశ్శబ్దం పాటిస్తోంది. నిజమైన శాంతి కోసం భద్రతా చర్యలతో పాటు రాజకీయ పరిష్కారం, ఇరు వర్గాల మధ్య విశ్వాసం పెంపు అవసరం. మణిపూర్‌లో శాంతి సాధించడం సులభం కాదు. కానీ భద్రతా దళాలు నిరంతరం కృషి చేస్తున్నాయి. మరో వైపు శ్చిమ బెంగాల్‌లో మే నెలలో బాధ్యతలు స్వీకరించిన సువేందు అధికారి రెండు నెలల్లోనే సరిహద్దు భద్రత, చొరబాటుదారుల సమస్యపై దృష్టి సారించారు. రాష్ట్రంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఒక సంక్లిష్ట సమస్య పరిష్కారానికి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చే అక్రమ వలసలను అరికట్టడం, ఇప్పటికే ఉన్నవారిని గుర్తించి తరలించడం ఈ చర్యల్లో ముఖ్యాంశాలు. బంగ్లాదేశ్ సరిహద్దులో బీఎస్ఎఫ్ బలగాలు బలోపేతం చేయడం, 50 కిలోమీటర్ల పరిధిలో వారికి మరిన్ని అధికారాలు ఇవ్వడం, అవసరమైతే కాల్పులకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో బంగ్లాదేశ్ బార్డర్ గార్డ్స్ నుంచి వచ్చే ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సమర్థవంతంగా అడ్డుకుంటోంది. ప్రభుత్వ వాదన ప్రకారం చొరబాట్లు గణనీయంగా తగ్గాయి. అదనంగా బీఎస్ఎఫ్‌కు 142 ఎకరాల భూమి కేటాయించడం, ఫెన్సింగ్ పనులు ప్రారంభించడం వంటి అంశాలు సరిహద్దు భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాయి. త్రిపురలో ఇప్పటికే ఫెన్సింగ్ జరుగుతుండగా, బెంగాల్‌లో కూడా ఇలాంటి చర్యలు వేగవంతం అవుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా ఈ సమస్యపై సడలింపు చూపిందని, అధికారులు కూడా నిర్లక్ష్యం చేశారని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఈ విధానం మారింది. సంక్షేమ పథకాలు నిజమైన పౌరులకు మాత్రమే అందేలా చూస్తున్నారు. నకిలీ పత్రాలు సృష్టించే నెట్‌వర్క్‌లను ఛేదించడం, ఉగ్రవాద సంబంధాలను గుర్తించడం వంటి చర్యలు కూడా భాగం. ఈ చర్యలు సరిహద్దు రాష్ట్రాలలో భద్రతను మెరుగుపరచడానికి, వనరులను స్థానికులకు మళ్లించడానికి ఉద్దేశించినవి. అస్సాం, త్రిపురలో ఇప్పటికే ఇలాంటి ఏరివేతలు జరుగుతున్న నేపథ్యంలో బెంగాల్‌లో కూడా వేగం పుంజుకుంది. బంగ్లాదేశ్ వైపు నుంచి హెచ్చరికలు కూడా ఉన్నాయి. మొత్తంమీద, భద్రతా దృక్పథం నుంచి ఇది సానుకూల మార్పుగా కనిపిస్తోంది. అయితే విజయం సాధించాలంటే న్యాయబద్ధమైన ధృవీకరణ, దౌత్య సంబంధాలు, స్థానికుల మద్దతు అవసరం. ఇలాంటి విధానాలు ఇతర సరిహద్దు రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా మారవచ్చు, కానీ అమలులో సమతుల్యత ముఖ్యం.





# ఇలా అయితే రోగాలు రావా..?

### వార్డుల్లో చెత్త కుప్పలు..! - కుప్పలు తొలగించడంలో ఆలస్యం - ఆందోళన వ్యక్తం చేస్తున్న కాలనీ ప్రజలు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 2 (ప్రజాకలం) పట్టణంలోని పలు వార్డుల్లో చెత్త కుప్పలు పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ కార్మికులు సమయానికి చెత్తను తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లడమే కాకుండా ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభంలోనే ఈ పరిస్థితి నెలకొనడంతో రానున్న రోజుల్లో కురిసే వర్షాలతో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల పాలై ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి రాకముందే అధికారులు అప్రమత్తం కావాలని కోరుతున్నారు. వెంటనే చెత్త కుప్పలను తొలగించి, వార్డుల్లో చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ప్రతి కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టి, చిన్నారులు డెంగ్యూ, విషజ్వరాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చెత్త కుప్పల కారణంగా రహదారులపై ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే వారు కూడా తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించేలా మెట్‌పల్లి మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# దస్తూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### - ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి : జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల




నిర్మల్ జూలై 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

వార్షిక తనిఖీల్లో భాగంగా నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా. జి. జానకి షర్మిల, గురువారం దస్తూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ నిర్వహణ, శాంతిభద్రతలు, నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, కమ్యూనిటీ పోలీసింగ్ అమలు తీరు, పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పోలీస్ స్టేషన్ అధికారులు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు.
అనంతరం పోలీసు సిబ్బంది సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎస్పీ, స్టేషన్ ఆవరణ, మాల్ఖానా, ఆయుధాగారం, పోలీసు వాహనాలు, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ రికార్డులు, సర్వీస్ రికార్డులు, బీట్ వ్యవస్థ, రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు బలమైన పునాదని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పారదర్శకత, నిజాయితీ, జవాబుదారీతనంతో విధులు నిర్వహించి ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.
స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిరంతరం నిఘా కొనసాగించాలని, గంజాయి, గుడుంబా, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు.
మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టి న్యాయస్థానాల్లో శిక్షల శాతం పెరిగేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బంది బాగోగులు, సంక్షేమం, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.
అలాగే గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ల (వి పి ఓలు) పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, గ్రామ ప్రజలతో నిరంతరం సమన్వయం కలిగి పనిచేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి పోలీసు అధికారులకు అందించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేలా విధులు నిర్వహించాలని సూచించారు.
అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, సేవాభావంతో విధులు నిర్వహించి శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. డయల్-100కు వచ్చే ప్రతి కాల్‌పై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర సేవలు అందించాలని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.
ఈ తనిఖీ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్, దస్తూరాబాద్ ఎస్సై పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పనులు వేగవంతముగా పూర్తి చేయాలి



ఇబ్రహీంపట్నం జూలై 02 (ప్రజాకలం ప్రతినిధి) మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల శాంక్షన్ అయిన సీసీ రోడ్డు, స్కూల్ టాయిలెట్స్ మరియు అంగన్వాడీ భవనముల పనులను ఎంపిడిఓ. గణేష్ పరిశీలించారు. ఇట్టి పనులలో నాణ్యత పరిణామాలను పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పనులలో జాప్యం జరుగకుండా చూడాలని కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి మధు, సర్పంచ్ బాస శ్రావణ్, ఉప సర్పంచ్ ముక్కెర సతీష్, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

గొల్లపల్లి జూలై 02 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం భీంరాజుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ , కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన 72 మంది రోగులకు నేత్ర వైద్య నిపుణులు అధునాతన పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో తీవ్ర కంటి సమస్యలతో బాధపడుతూ, శస్త్రచికిత్స అవసరమున్న 38 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. ఎంపికైన రోగులను లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు అత్యాధునిక నేత్ర వైద్య సేవలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రేకుర్తి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు, మందులు, కళ్ళద్దాలు , భోజన, రవాణా వసతులను లయన్స్ క్లబ్ పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.
శిబిరానికి వచ్చిన రోగులకు, వైద్యులకు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, లీడ్ ఇండియా ఫౌండేషన్ మేనేజర్ తాడూరి శ్రీనివాస ఆచార్య, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ , సింగారపు దొంగయ్య, కంది స్వామి, రేవల్లే సత్తయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మన నరేందర్, మల్టీపర్పస్ వర్కర్ కంది గంగాధర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ గా పదవి విరమణ పొందిన ఆకుతోట వెంకన్నకు సన్మానం



ధర్మారం, జులై 02 : (ప్రజాకలం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని గత కొన్ని సంవత్సరాల క్రితం 87-91 మధ్య కానిస్టేబుల్‌గా పనిచేసే జగిత్యాల జిల్లాలో వీర్నపల్లి ఎస్సైగా జిల్లా హెడ్ కోటర్ ఇంటలిజెన్స్ ఎస్సైగా పదవి విరమణ పొందిన ఆకుతోట వెంకన్న ఎస్సైగా పదవి విరమణ పొందిన ఎస్ ఐ ఆకుతోట వెంకన్న ను, గురువారం రోజున ధర్మారం మాజీ సర్పంచ్ దేవి జనార్ధన్ బీజేపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు, ద్యాగటి కొమురయ్య, ధర్మారం మండల వాస్తవ్యులు చిన్ననాటి మిత్రులు అందరూ కలిసి ఎస్సై గా పదవి విరమణ పొందిన వెంకన్న ను శాలువా తో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆకుతోట వెంకన్న మాట్లాడుతూ ధర్మారం మండలం లో ఐదు సంవత్సరాల నర పని చేయడం అలాగే 45 సంవత్సరాలు పోలీస్ సేవ చేయడం చాలా సంతోషకర మని అన్నారు. గురువారం రోజున చిన్ననాటి మిత్రుల తోటి సన్మానం చేసుకోవడం చాలా సంతోషకరమని ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం నాయకులు నారా సురేందర్, వెన్నెల బాల్ రెడ్డి, బీజేపి నాయకులు కర్రే లక్ష్మణ్, కొత్తపల్లి స్వామి, గుమ్మడి లచ్చయ్య, బైకాని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక జ్ఞానానికి సామాజిక కోణాన్ని జోడించాలి

## - సోన్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ
## - విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జూలై 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కేవలం పుస్తకాల్లోని పాఠాలను నేర్చుకోవడం మాత్రమే కాకుండా, వాటిని సమాజంలో జరుగుతున్న పరిణామాలతో అనుసంధానం చేసుకుంటూ విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా విద్యార్థులకు సూచించారు. గురువారం సోన్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, వసతి, ఆహారం, పరిశుభ్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా పాఠశాలలోని తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. అనంతరం వంటశాల, సరుకుల నిల్వ గది, భోజనశాలను తనిఖీ చేసి అక్కడి పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. మెస్ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నాణ్యమైన కూరగాయలు, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని, వంటశాలలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు, స్టాక్ రిజిస్టర్‌ను క్రమం తప్పకుండా నవీకరించాలని సూచించారు. అనంతరం పదో తరగతి గదికి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి జవాబు పత్రాలను పరిశీలించి, గణితం, భౌతిక శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరీక్షించారు. కొంతమంది విద్యార్థులను బోర్డుపై లెక్కలు చేయించి, సమస్యల పరిష్కార విధానాన్ని వివరింపజేశారు. శాస్త్రవేత్తల కృషి, విజ్ఞాన శాస్త్రం సమాజ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్ర గురించి వివరించి, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమకాలీన సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక అంశాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నలు అడిగే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం, పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానాన్ని విస్తరించుకోవాలని కలెక్టర్ సూచించారు. సృజనాత్మకత, ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉన్నత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, వసతి, భోజన సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ప్రత్యేక అధికారి సుధాకర్, తహసీల్దార్ సంతోష్, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

## - మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
## - కొణిజెర్ల మండలం పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనం చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, కొణిజర్ల, జూలై 02 ( ప్రజా కలం న్యూస్)

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, తరగతి గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, వంటగది నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం గుడ్డు, వెజిటబుల్ బిర్యానీ, పప్పు, సాంబారు అందిస్తున్నారా, ఆహారం పరిశుభ్రంగా తయారవుతోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వినియోగించాలని, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసి తాజా కూరగాయలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజెర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమీషనర్ రామచందర్ రావు, ఎంఈవో చావా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాసర ఆలయ దొంగతనం కేసును ఛేదించిన నిర్మల్ పోలీసులు




## - వెండి కిరీటం స్వాధీనం

నిర్మల్ జూలై 02 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

బాసర ఆలయంలో జరిగిన దొంగతనం కేసును నిర్మల్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఇద్దరు అంతర్‌జిల్లా దొంగలు, దొంగిలించిన సొత్తును స్వీకరించిన మరో వ్యక్తి అరెస్ట్ - సుమారు 1.48 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు. నేరం జరిగిన వెంటనే ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నాందేడ్, ధర్మాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. బాసర పోలీస్ స్టేషన్, సీసీఎస్ సిబ్బంది సమన్వయంతో సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా చాకచక్యంగా దర్యాప్తు నిర్వహించి, బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగిలించిన ఇద్దరు అంతర్‌జిల్లా దొంగలను, దొంగిలించిన సొత్తును స్వీకరించిన మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. గత నెల జూన్ 22వ తేదీన గుంటూరు జిల్లాకు చెందిన పల్లపు ఏడుకొండలు, నిజామాబాద్ జిల్లాకు చెందిన గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ గోడదూకి ఆలయంలోకి చొరబడి గేటు తాళాలు పగులగొట్టి అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగలించరు. అనంతరం హుండీలోని సుమారు రూ. 16,000 నగదును తీసుకొని, వెండి కిరీటాన్ని రెండు భాగాలుగా విడదీసి అమ్మవారి ఆలయశీ వెనకాల వ్యాస గుహ దగ్గర ఉన్న గుట్టల పైనుండి పరారయ్యారు. మామూలు భక్తుల లాగా రైల్వేస్టేషన్ను చేరుకుని అక్కడ నుండి వెళ్లిపోయారు. దొంగిలించిన వెండి కిరీటాన్ని విక్రయించేందుకు నిజామాబాద్‌కు చెందిన కోడామ ఆనంద్ సహకారంతో మహారాష్ట్రలోని నాందేడ్‌కు తీసుకెళ్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం కాచిగూడ-నాగర్సోల్ రైలులో ప్రయాణిస్తున్న ముగ్గురిని బాసర రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వీరు ఎక్కువగా రైల్వే సౌకర్యంగల ప్రాంతాల్లోని ఆలయాలు గుర్తించి దొంగతనాలుచేస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న సొత్తు

1 కిలో 220 గ్రాముల వెండి కిరీటం

260 గ్రాముల వెండి పట్టీ

ఒక స్మార్ట్ మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు

నిందితుడు పల్లపు ఏడుకొండలు - గుంటూరు జిల్లా (సుమారు 25 దొంగతనం కేసుల్లో నిందితుడు కాగా

గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ - నిజామాబాద్ జిల్లా (సుమారు 20 దొంగతనం కేసుల్లో నిందితుడు)

కోడామ ఆనంద్ - సోలాపూర్, మహారాష్ట్ర (దొంగిలించిన సొత్తును స్వీకరించి దాచిపెట్టినందుకు ఆయనను సైతం అరెస్ట్ చేశారు.

**పోలీస్ అధికారులకు అభినందనలు....** ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన ముధోల్ సీఐ రవీందర్ నాయక్, బాసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. దీపక్, నిర్మల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ ఖాలీద్, పోలీస్ కానిస్టేబుళ్లు భీమేష్, మోహన్, నరేందర్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ జగన్ సింగ్, పోలీస్ కానిస్టేబుల్ తిరుపతి, హోంగార్డ్ సతీష్‌లను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.

# ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### - ఇతర పంటల కంటే రైతులకు పామాయిలు పంట ఆదాయం ఎక్కువ
### - చిన్న, సన్నకారు రైతులకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం
### - ఏన్కూర్ మండలంలో అయిల్ పామ్ తోటలను సందర్శించి, సాగు ప్రక్రియ విధానం పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఏన్కూర్ జూలై 02 ( ప్రజా కలం న్యూస్)

వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, ఆయిల్‌పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. గురువారం ఏన్కూర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతు కాటా హరినాథ్‌బాబు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో తిరుగుతూ ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదల, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), అంతర పంటల సాగు, మొక్కల సంరక్షణ, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుతో మాట్లాడిన కలెక్టర్ పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, ప్రభుత్వ సబ్సిడీలు, దిగుబడి, మార్కెటింగ్, రైతులకు లభిస్తున్న ధరలు, అంతర పంటల ద్వారా వస్తున్న అదనపు ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలు ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంటకు ప్రారంభ దశలో ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ సబ్సిడీ రూపంలో సహకారం అందిస్తోందని, పంట దిగుబడి వచ్చిన తర్వాత రైతులకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఇతర సంప్రదాయ పంటలతో పోలిస్తే సాగు ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు లాభాలు అధికంగా ఉంటాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంటపై ఆకాల వర్షాలు, రాళ్ల వానలు, చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుందని, కోతులు, అడవి పందుల వంటి జంతువుల వల్ల కూడా పెద్దగా నష్టం ఉండదని వివరించారు. మందుల వినియోగం, నిర్వహణ వ్యయం కూడా ఇతర పంటలతో పోలిస్తే తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ సాగు ప్రారంభించిన రైతులకు ప్రస్తుతం దిగుబడి ప్రారంభమైందని, వారి విజయాన్ని చూసి ఇతర రైతులు కూడా ఈ పంట సాగు వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వరి, పత్తి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేపడితే రైతులకు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడుతుందని తెలిపారు. నాల్గవ సంవత్సరం నుంచి ప్రతి ఎకరాకు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. తొలి నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకుని అదనపు ఆదాయం కూడా పొందవచ్చని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఆయిల్‌పామ్ సాగు విస్తరణ లో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మొక్కలను తక్కువ ధరకు అందజేస్తోందని తెలిపారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని, కొణిజెర్ల మండలంలో ఏర్పాటు చేసిన కొత్త ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని తెలిపారు. ప్రస్తుతం టన్ను ధర సుమారు రూ. 23 వేల వరకు ఉండటంతో రైతులకు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులు ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మొక్కలు నాటడం, డ్రిప్ ఏర్పాటు, సాంకేతిక సూచనలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అన్ని అంశాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

**ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలి**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో ప్రతి వివరాన్ని అత్యంత బాధ్యతతో నమోదు చేయాలని సూచించారు. గురువారం వైరా పట్టణంతో పాటు కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరు, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న విధానం, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు ఇళ్లను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను తెలుసుకుని నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ నిష్పాక్షికంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారాలు పంపిణీ చేసే సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలు, అపోహలను నివృత్తి చేసి, అవసరమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్లలో ఎలాంటి భయాందోళనలు లేదా అపోహలకు తావులేకుండా చైతన్యం కల్పించడం బీఎల్ఓల ముఖ్య బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు, సూపర్వైజర్లు, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 4 ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో
# రైతు భరోసా నిధులు జమ

## జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య - 2.98 లక్షల మంది రైతులకు రైతు భరోసా జమ
## నియోజకవర్గాల వారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం

ఖమ్మం, జూలై 02(ప్రజా కలం న్యూస్ )

వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి 4 ఎకరాల వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 2,98,513 మంది రైతులకు 255.75 కోట్లు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు తెలుపుతూ, నియోజకవర్గాల వారీగా రైతు భరోసా జమ వివరాలు వెల్లడించారు. ఖమ్మం నియోజకవర్గంలో 16,197 మంది రైతులకు రూ. 14.69 కోట్లు, పాలేరు నియోజక వర్గంలో 71,029 మంది రైతులకు రూ. 58.08 కోట్లు, సత్తుపల్లి నియోజక వర్గంలో 74,682 మంది రైతులకు రూ. 62.19 కోట్లు, మధిర నియోజకవర్గంలో 78,832 మంది రైతులకు రూ. 66.28 కోట్లు, వైరా నియోజకవర్గంలో 56,673 మంది రైతులకు రూ. 53.78 కోట్లు, ఇల్లందు నియోజక వర్గంలోని కామేపల్లి మండలంలోని 1,100 మంది రైతులకు రూ. 73 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు. రైతు భరోసా పథకం ద్వారా సాగు ప్రారంభ దశలో రైతులకు



అవసరమైన పెట్టుబడి సకాలంలో అందడంతో వ్యవసాయ పనులు వేగవంతంగా చేపట్టేందుకు ఈ ఆర్థిక సహాయం దోహదపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి ప్రభుత్వం జమ చేసిన రైతు భరోసా మొత్తాన్ని నిర్ధారించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం ప్రయోజనం అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రంగారెడ్డి జిల్లా డీసీసీ నూతన సెక్రెటరీగా ఎంపికైన పెండ్లిమడుగు వంశీ గౌడ్

### - ఎమ్మెల్యే శెంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వంశీ గౌడ్



(షాద్నగర్ జులై 02 ప్రజా కలం):ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డిసిసి సెక్రటరీగా కేశంపేట మండలం సంగెం గ్రామానికి చెందిన పెండ్లి మడుగు వంశీ గౌడ్ ను ఎంపికచేశారు .ఆయన పేరును ఖరారు చేస్తూ టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పెండ్లిమడుగు వంశి గౌడ్ మాట్లాడుతూ.. ఎలాంటి రాగద్వేషాలు లేకుండా పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.నాకు అవకాశం కల్పించిన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గారికి,షాద్నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎల్లంపేట రైతు వేదికలో నాల్గవ రోజు వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణ



మరిపెడ ప్రజాకలం న్యూస్ జూలై 02 : మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో నాల్గవ రోజు గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి వార్డు సభ్యులకు అవగాహన కల్పించాం అన్నారు వివిధ గ్రామాల నుంచి మూడు రోజులపాటు సాగిన ఈ కార్యక్రమం విజయవంతంగా వార్డు సభ్యులకు ఉపయోగకరంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రైనర్లు రామోజీ, సుమన్, వెంకన్న శిక్షణ అందించారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు మంజుల, రాజు, అరుణ్, తాహేర్, ఆపరేటర్ ఉమతో ఆయా గ్రామాల వార్డు సభ్యులు మరియు గ్రామపంచాయతీ పాలన, వార్డు సభ్యుల బాధ్యతలు, ప్రజలకు మెరుగైన సేవలందించే విధానాలు, ప్రభుత్వ పథకాల అమలులో ప్రజాప్రతినిధుల పాత్ర తదితర అంశాలపై శిక్షణలో అవగాహన కల్పించారు. పాల్గొన్న వార్డు సభ్యులు శిక్షణ ద్వారా తమ విధుల నిర్వహణకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను చేశారు.

## వ్యవసాయ పొలం దున్నుతూ గుండెపోటుతో మృతి చెందిన యువ రైతు



ప్రజా కలం జులై 2 (గద్వాల ప్రతినిధి వ్యవసాయ పొలం దున్నుతూ ఓ యూవ రైతు మృతి చెందారు. ఈ ఘటన గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక తెలిపిన వివరాల ప్రకారం.. చింతలకుంట గ్రామానికి చెందిన యూవరైతు మాల వీరేష్(30) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. గురువారం తన వ్యవసాయ పొలం దున్నుతూన్న క్రమంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఆ యూవ రైతుకు భార్య, కూతురు ఉన్నారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనతో చింతలకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఓటు హక్కును కాపాడుకోవాలి

### - డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి

ప్రజా కలం న్యూస్ (గద్వాల ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని పాల్వాయి గ్రామంలో బిజెపి సీనియర్ నాయకుడు పాల్వాయి రాముడు అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు..ప్రతి అరుడైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు.. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, వాసు రెడ్డి ,పసుల రామకృష్ణ, గోకారి ,గంగా దర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు

## జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

- రైతులకు అవసరమైన మేరకు సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి
- యూరియా యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా బుకింగ్ చేసుకుని కొనుగోలు చేస్తున్న రైతులు



ఖమ్మం, జూలై 02( ప్రజా కలం న్యూస్ )

వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు మొత్తం 35,267 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని, జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 691.13 మెట్రిక్ టన్నులు (15,359 బస్తాలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 920.02 మెట్రిక్ టన్నులు (20,445 బస్తాలు), మార్క్ ఫెడ్ ఖమ్మం వద్ద 7,656.16 మెట్రిక్ టన్నులు (1,70,137 బస్తాలు), కంపెనీ గోదాముల్లో 991.51 మెట్రిక్ టన్నులు (22,034 బస్తాలు), కమీషనర్ రిజర్వ్ పూల్ (సీఆర్‌పీ)లో 6,898.05 మెట్రిక్ టన్నులు (1,53,290 బస్తాలు) నిల్వ ఉన్నాయని తెలిపారు. 2026 జూలై 2 నాటికి జిల్లాలో మొత్తం 17,156.88 మెట్రిక్ టన్నుల యూరియా (3,81,264 బస్తాలు) అందుబాటులో ఉందని పేర్కొన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు యూరియా యాప్ ద్వారా 56,926 మంది రైతులు 1,80,738 బస్తాలను బుక్ చేసుకొని, 1,60,316 బస్తాలను కొనుగోలు చేశారని తెలిపారు. యూరియా యాప్ ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని వివరించారు. రైతు సోదరులు ఎలాంటి అపోహలకు గురి కాకుండా అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రతి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని, రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కూసుమంచిలో వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య



పాలేరు జులై 02 (ప్రజాకలం న్యూస్)

జాతీయ ఆహార భద్రత పథకం 2026-27 సంవత్సరానికి గాను కపాస్ కాంతి అధిక సాంద్రత పత్తి సాగు చేయు విధానంకు సంబంధించి జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య, కూసుమంచి మండలం లో క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగింది జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆధునిక పద్ధతులైన అధిక సాంద్ర పద్ధతి, దగ్గర సాళ్ల పద్ధతి ద్వారా పత్తిని సాగు చేయడం వలన పత్తి పంట కాల 150 రోజులకు తగ్గించుకొని ఎకరంలో మొక్కల సంఖ్యను పెంచుకొని అధిక దిగుబడులను పొందవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి సూచించడం జరిగింది. ఈ విధానంలో సాగు చేయడం వలన ప్రతి పంట మొత్తం ఒకేసారి పూత కాయ దశకు చేరి కాయలు అన్నీ ఒకేసారి పక్వానికి వచ్చి పత్తి తీయడం కూడా ఒకేసారి జరుగుతుంది దీని వలన అధిక దిగుబడి పొందవచ్చని ఈ విధానం వలన పత్తి పంటను నవంబర్ నెల చివరికల్లా పూర్తి చేసుకుని రెండో పంటగా యాసంగిలో అపరాల పంటలు గాని నూనె గింజలు పంటలు గాని సాగు చేయవచ్చునని సూచించడం జరిగింది. ఇట్టి విధానంలో పండించడం వల్ల ఎకరానికి 12 నుంచి 13 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తద్వారా రైతు యొక్క నికర ఆదాయం రెట్టింపు అవుతుందని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండి జానీ బాబా కె రవీందర్, రైతులు కన్నబోయిన సురేష్ వేల్పుల వెంకటేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ తప్పులు లేకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీ సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా




మహబూబ్‌నగర్ ప్రజా కలం ప్రతినిధి 02:

జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై జిల్లా స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వారాంతపు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తప్పులు లేకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) నియమించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వారు ఓటర్ల నుంచి పూర్తి వివరాలు నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సేకరిస్తున్నారని వివరించారు. పార్టీలు తమ దీూా ల ద్వారా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను నింపుటకు అవగాహన కల్పించేందుకు సహకరించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు, ఇబ్బందులను గుర్తిస్తే వాటిని వెంటనే సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు) లేదా సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల (ఏఈఆర్ఓలు) దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటరు జాబితాను తప్పులు లేకుండా, పారదర్శకంగా రూపొందించేందుకు ఎన్నికల యంత్రాంగానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా రాజకీయ పార్టీల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా





మహబూబ్‌నగర్ ప్రజా కలం ప్రతినిధి 02: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం దేవరకద్ర మండలంలోని గురుకొండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.) కింద కొనసాగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతున్న ఉపాధి కూలీలతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో గుంతను ఎంత లోతుగా తవ్వుతున్నారు, ఒక్కో కార్మికుడు రోజుకు ఎన్ని గుంతలు తవ్వుతున్నారు, వారికి క్రమం తప్పకుండా పని లభిస్తోందా లేదా, అనే విషయాలను వారికి అడిగి తెలుసుకున్నారు. అలాగే కూలీలకు వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే అంశాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎం.పి.డి.ఓ, తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మరిపెడ డివిజన్ ఏడీఏగా పి. మురళి బాధ్యతల స్వీకరణ

- జూలై 5లోపు రైతు భరోసాకు దరఖాస్తు చేయాలి
- వాతావరణానికి అనుకూలమైన పంటల సాగుపై రైతులకు సూచనలు
- పచ్చిరొట్ట విత్తనాలపై 50 శాతం సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి




మరిపెడ ప్రజాకలం న్యూస్ జూలై 02

మరిపెడ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు (ఏడీఏ)గా పి. మురళి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నూతనంగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు జూలై 5, 2026లోపు రైతు భరోసా పథకానికి తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని . అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పెసర, కంది, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగు చేయడం వల్ల మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని అలాగే, వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం పచ్చిరొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందజేస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పచ్చిరొట్ట పంటలు సాగు చేస్తే నేల సారవంతం పెరిగి, తదుపరి పంటల్లో అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

### – కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్

ప్రజా కలం జూలై 2 (గద్వాల ప్రతినిధి) గద్వాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల్ మండలం గోనుపాడ్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ బ్రాంచీలలో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు తెలిపారు.పాలిసెట్--2026 ప్రవేశ పరీక్ష రాసి కౌన్సెలింగ్‌లో సీటు పొందని అభ్యర్థులతో పాటు,10వ తరగతి ఉత్తీర్ణులు,సప్లిమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు కూడా ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులని తెలిపారు.స్పాట్ అడ్మిషన్లు 2026 జూలై 4 (శనివారం) ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గోనుపాడ్‌లో నిర్వహించబడతాయని పేర్కొన్నారు.అభ్యర్థులు అన్ని ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలు, పాలిసెట్ ర్యాంక్ కార్డు,ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టి.సి.),స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే), ఆదాయ ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే) మరియు ఇతర సంబంధిత పత్రాలతో హాజరు కావాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,గోనుపాడ్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ రామ్మోహన్ కోరారు.

## గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిర్ 16వ గురుపౌర్ణమి వేడుకల ఆహ్వాన శుభపత్రికా బ్రోచర్ లు ఆవిష్కరణ



ఖమ్మం జులై 02( ప్రజా కలం న్యూస్) ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిర్ 16వ గురుపౌర్ణమి వేడుకల ఆహ్వాన శుభపత్రికాలను ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఎంతో వైభవంగా గాంధీ చౌక్ వరప్రదాత షిరిడి సాయి మందిరంలో ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు మందిర వార్షికోత్సవాలు, గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు . అదేవిధంగా ఈ సంవత్సరం కూడా జులై 21వ తారీకు మంగళవారం నుండి 29వ తారీకు బుధవారం వరకు 16వ గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ప్రతిరోజు సాయి బాబా వారికి ప్రత్యేక అలంకరణలు, ఉదయం ప్రత్యేక పూజలు , సాయి భజనలతో మందిరం ఈ తొమ్మిది రోజులు భక్తుల కోలాహలంతో నిండుపోయి పండగ వాతావరణం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మందిర సెక్రటరీ అర్వపల్లి నిరంజన్ , వైస్ ప్రెసిడెంట్ పివిడి ప్రసాద్ , కోశాధికారి కురు వేళ్ళ జగన్మోహన్ రావు, గన్నవరపు నాగేశ్వరరావు, కాకరపర్తి సూర్య నారాయణ, శీలం హనుమంతరావు, నూనె శ్రీనివాసరావు , సీమకుర్తి వెంకటేశ్వరరావు , మామిడి చంద్రం గుప్త , రంగా సీతయ్య మందిర అర్చకులు ఇంద్రగంటి కిరణ్ శర్మ , నల్లాన్ చక్రవర్తుల జనార్ధనా చారి తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

### - పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి : పీఆర్‌టీయూ



పాలేరు జులై 02( ప్రజా కలం న్యూస్ ) పీఆర్‌టీయూ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎస్. ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, జీపీఎఫ్ పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు వెంటనే జారీ చేసి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను ఇదే విధంగా నిర్లక్ష్యం చేస్తే పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శులు ఎ. లక్ష్మీనారాయణ, కె. అనంత్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి. సోమయ్య బి.పాపారావు, సిహెచ్. మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పోలీస్ బలగాలు రాష్ట్ర భద్రతకు

# బలమైన కవచం

### సిబ్బంది సంక్షేమం, శిక్షణ, పారదర్శక పరిపాలనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి

**- డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్, మానసిక ఒత్తిడి వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- తెలంగాణ స్పెషల్ బెటాలియన్ల ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ సమీక్ష సమావేశం**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికల నిర్వహణ, విపత్తు నిర్వహణ, వీఐపీ బందోబస్తు, ప్రత్యేక ఆపరేషన్లలో కీలక భూమిక పోషిస్తున్న తెలంగాణ స్పెషల్ బెటాలియన్లను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరింత ఆధునికంగా, సాంకేతికంగా బలోపేతం చేయాలని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ అధికారులకు సూచించారు. జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ స్పెషల్ బెటాలియన్ల ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని వివిధ పరిపాలనా, సాంకేతిక, సంక్షేమ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.సమావేశానికి ముందు డీజీపీ ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాలు, పరిపాలనా సెక్షన్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఆయుధాల నిర్వహణ, సాంకేతిక విభాగాలు, నిర్మాణ పనులు, కార్యాలయ నిర్వహణ, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం అధికారులు సమర్పించిన ప్రజెంటేషన్‌ను పరిశీలించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.బెటాలియన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేయడం, అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం, వాహనాల సంఖ్యను పెంచడం, సిబ్బందికి మెరుగైన నివాస క్వార్టర్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ బెటాలియన్లు నక్సల్స్ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో సివిల్ పోలీసులకు వెన్నుదన్నుగా నిలిచి ఎన్నో కీలక ఆపరేషన్లలో విశేష సేవలు అందించాయని గుర్తు చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక బలగాలను అనుసంధానం చేయడం ద్వారా పోలీసు వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసిందన్నారు.తాను నిజామాబాద్, వరంగల్ వంటి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లాల ఎస్పీగా పనిచేసిన సమయంలో ప్రత్యేక బలగాల సేవలను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ఆ సమయంలో పోలీస్ స్టేషన్లపై తరచూ నక్సల్స్ దాడులు జరిగేవని, అలాంటి పరిస్థితుల్లో స్పెషల్ పోలీస్ బెటాలియన్లు అత్యంత ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి నక్సల్స్ నిర్మూలనలో కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు.రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ ప్రభుత్వం 13 స్పెషల్ బెటాలియన్లను ఏర్పాటు చేసి రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వాటిని అభివృద్ధి చేసిందని తెలిపారు. ప్రస్తుతం ఈ బెటాలియన్లు ఎన్నికల సమయంలో భారీ బందోబస్తు, శాంతిభద్రతల నిర్వహణ, ముఖ్యమైన ఉత్సవాలు, మతపరమైన వేడుకలు, ప్రజాసమావేశాలు, వీఐపీ భద్రత, విపత్తు నిర్వహణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల రక్షణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నాయని కొనియాడారు.ఇటీవల నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కురిసిన భారీ వర్షాల సమయంలో తెలంగాణ స్పెషల్ బెటాలియన్ సిబ్బంది వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యల్లో పాల్గొనడం, ప్రాణాలు, ఆస్తులను కాపాడడంలో అంకితభావంతో పనిచేశారని అభినందించారు.బెటాలియన్ల కమాండెంట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, పరిపాలనలో క్రమశిక్షణతో పాటు మానవతా దృక్పథం కూడా ఉండాలని సూచించారు. సిబ్బంది కుటుంబ పరిస్థితులు, ఆరోగ్యం, పిల్లల విద్య, వ్యక్తిగత సమస్యలను తెలుసుకుంటూ వారికి అండగా నిలవాలని చెప్పారు.దూర ప్రాంతాల్లో నెలల తరబడి విధులు నిర్వహించే సిబ్బందికి కుటుంబ సభ్యుల నుంచి దూరంగా ఉండటం వల్ల మానసిక ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో అధికారులు వారికి అవసరమైన మానసిక బలం అందించాలని సూచించారు.

# మంత్రుల మధ్య కోల్డ్ వార్

హైదరాబాద్ : రాష్ట్రానికి సంబంధించి పరిపాలన సాగించే సచివాలయంలో అందరి మంత్రులకు.. అధికారులకు పేషీలు ఉంటాయి. ముఖ్యమంత్రికి విశాలవంతమైన ఛాంబర్ ఉంటుంది. దానికి తోడు అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్ ఉంటుంది. దానిద్వారా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్.. ఇతరత్రా అంశాలను చర్చిస్తారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఇది కొనసాగుతోంది. గతంలో ఉన్న ముఖ్యమంత్రులు కేవలం కేవలం ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారానే ఈ వ్యవహారాలను సాగించేవారు.కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. నాడు ప్రగతిభవన్లో.. ఆ తర్వాత కొత్త సచివాలయంలో కేసీఆర్ ఈ సదుపాయాన్ని కల్పించుకున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నాటి కెసిఆర్ మాదిరిగానే అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్ నుంచి వివిధ రకాల వ్యవహారాలు సాగిస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలను దీని ద్వారానే పరిశీలిస్తున్నారు. ఈ ఎల్ఈడి స్క్రీన్ ద్వారానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఇటీవల మహిళా సంఘాల నేతలతో ముఖ్యమంత్రి ఇలానే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు..ముఖ్యమంత్రి వరకైతే పెద్దగా ఇబ్బంది లేదు. కానీ తెలంగాణ సచివాలయంలో ఇద్దరు మంత్రులు ముఖ్యమంత్రి స్థాయిలోనే సదుపాయాలు కోరుకుంటున్నారు. ఈ విషయం భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా వింగ్ ద్వారా బయటికి వచ్చింది. ఇది ఆరోపణ లేదా వాస్తవంగా జరిగిందేనా అనే విషయాలను పక్కన పెడితే.. మొత్తానికి అయితే ఆ ఇద్దరు మంత్రుల వ్యవహారం రచ్చ రచ్చ అవుతోంది. ఆ ఇద్దరు మంత్రులు తమకు సొంతంగా ఎల్ఈడి స్క్రీన్లు కావాలని.. ముఖ్యమంత్రి స్థాయిలోనే తమకు సదుపాయాలు కల్పించాలని కోరారు.

వాస్తవానికి ఆ మంత్రుల ఛాంబర్ లో ఎల్ఈడి టీవీలు ఉన్నాయి. ఇతర మంత్రులు కూడా అటువంటి టీవీల ద్వారానే తమ శాఖలకు సంబంధించిన వ్యవహారాలు కొనసాగిస్తున్నారు. కానీ ఈ ఇద్దరు మంత్రులు మాత్రం భిన్నంగా వ్యవహరించడం మొదలుపెట్టారు. ముఖ్యమంత్రి స్థాయిలోనే తమకు కూడా అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్లు ఉండాలని.. సదుపాయాలు కూడా కల్పించాలని ఒత్తిడి తీసుకురావడంతో.. అధికారులకు తప్పలేదు. తట్టుకోలేక ఆ ఇద్దరు మంత్రులకు కూడా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వీటికోసం భారీగానే ఖర్చుపెట్టినట్టు తెలుస్తోంది. అయితే ఇంత ఖర్చు పెట్టి ఆ స్థాయిలో సదుపాయాలు ఏర్పాటు చేస్తే.. ఆ మంత్రులు వాటి ద్వారా సాగించే వ్యవహారాలు కూడా అంతంత మాత్రమేనని తెలుస్తోంది. ముఖ్యమంత్రి స్థాయిలో సదుపాయాలు కోరుకున్న ఆ మంత్రులు.. భవిష్యత్తు కాలంలో ఏం చేస్తారో తెలియడం లేదని సచివాలయ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి.

# 3 నెలల పాటు వన్ వే..

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. విశ్వనగరంగా ఎదుగుతున్న క్రమంలో జనాభా పెరిగిపోవడం, వారికి అనుగుణంగా వాహనాల సంఖ్య పెరగడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే ఎన్నో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, స్కైవేలు నిర్మిస్తున్నారు. నగరంలో ట్రాఫిక్‌ను తగ్గించేందుకు కావాల్సిన అన్ని చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద మల్టీ లెవల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు ఆ రోడ్డును అధికారులు 3 నెలల పాటు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి–డీఎల్ఎఫ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిధిలో ప్రయాణించే వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు కీలక అడ్వైజరీ జారీ చేశారు. ట్రిపుల్ఐటీ జంక్షన్ ఫ్లైఓవర్ పనుల కారణంగా 90 రోజుల పాటు ఆ రోడ్డు మూసివేయనున్నట్లు వెల్లడించారు. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మల్టీ లెవల్ ఫ్లైఓవర్.. అండర్‌పాస్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుండగా.. ఆ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు.. డీఎల్ఎఫ్ గేట్ నంబర్ 1 నుంచి గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు ఉన్న రోడ్డును పూర్తిగా మూసివేయనున్నారు. 3 నెలల పాటు ఆ రోడ్డు మూసి ఉంటుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు.ట్రిపుల్ ఐటీ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కనీసం ఒక సంవత్సరం సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం కీలకమైన పిల్లర్ల నిర్మాణం, గడ్డర్ల అమరిక పనుల కోసం 90 రోజుల పాటు ఈ రోడ్డును మూసివేయాల్సి వస్తోందని తెలిపారు. పనులు జరిగే సమయంలో అప్పుడప్పుడు కొంత మార్గాన్ని తెరిచే అవకాశం ఉన్నప్పటికీ.. ట్రాఫిక్ జామ్‌లు కాకుండా ఉండేందుకు ఐటీ ఉద్యోగులు, నగరవాసులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని కోరారు. అయితే ఈ మార్గంలో ఉన్న ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఉద్యోగుల కోసం కొన్ని మినహాయింపులు ఇచ్చారు. నాన్ ఎస్ఈజెడ్ గేట్ ద్వారా టీసీఎస్ ఉద్యోగులు రాకపోకలు సాగించేందుకు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలోనే రోడ్డు మూసివేత నేపథ్యంలో ఆ మార్గంలో వాహనాలు మళ్లించేందుకు సంబంధించి సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టమైన గైడ్‌లైన్స్ ప్రకటించారు.




మొదటి రూట్ ప్రకారం.. రాడిసన్ హోటల్ నుంచి డీఎల్ఎఫ్ మీదుగా ట్రిపుల్ ఐటీ జంక్షన్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను కేవలం డీఎల్ఎఫ్ గేట్ నంబర్ 1 వరకు మాత్రమే అనుమతి స్తారు. అక్కడి నుంచి గచ్చిబౌలి జంక్షన్ వైపు వెళ్లి.. అక్కడ కుడి మలుపు తీసుకుని ఇందిరానగర్ మీదుగా ట్రిపుల్ ఐటీ జంక్షన్‌కు చేరుకోవచ్చు.రెండో రూట్ ప్రకారం.. లింగంపల్లి నుంచి వచ్చి గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మీదుగా డీఎల్ఎఫ్ బిల్డింగ్ లేదా రాడిసన్ హోటల్ జంక్షన్ వైపు వెళ్లే వాహనాలను గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ వద్ద మళ్లిస్తారు. ట్రిపుల్ ఐటీ జంక్షన్ మీదుగా గచ్చిబౌలి జంక్షన్ చేరుకుని.. అక్కడ ఎడమ మలుపు తీసుకుని రాడిసన్ జంక్షన్ మీదుగా తిరిగి ఎడమ మలుపు తీసుకుని డీఎల్ఎఫ్ రోడ్డుకు చేరుకోవాలని సూచించారు. ఐటీ ఉద్యోగుల ప్రయాణం సురక్షితంగా, సాఫీగా సాగేందుకు వాహనదారులు సహకరించాలని

## పాఠశాల వనమహోత్సవం

జయశంకర్ భూపాలపల్లి : జులై మొదటి వారం జులై 7వ తేది వరకు నిర్వహించవలసిన వనమహోత్సవ కార్యక్రమం బాలుర పాఠశాల మహాదేవపూర్ లో గ్రామ సర్పంచ్ హసీనా బాను మొక్కలు నాటి ప్రారంభించారు. మహాదేవపూర్ ఎంపీడీఓ రవీంద్ర నాథ్,ఎంఈఓ పురుషోత్తం రెడ్డి,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అడప రాజయ్య, మహమ్మద్ అక్బర్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, ఎన్ జి సీ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు రాజిరెడ్డి,తిరుపతి రెడ్డ, రాజయ్య, సిరంగి రమేష్ అనిల్,సమ్మయ్య,అనిత కోటేశ్వర్, శ్రీనివాస్ మరియు విద్యార్థులు పాల్గొని ఒక్కొక్క ఉపాధ్యాయుని పేరుతో ఒక మొక్క నాటి,వీటి సంరక్షణ బాధ్యత కూడా విద్యార్థులు తీసుకొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ పౌరుని బాధ్యతని గ్రామ సర్పంచ్ అన్నారు.

# ఇక వారం వారం ప్రాక్టికల్స్..



వరంగల్ : ఇంటర్ విద్యార్థులకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సంబంధించి కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటి నుంచి ప్రతీ వారం కాలేజీల్లో విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు కేవలం బట్టీ పట్టి మార్కులు సాధిస్తుండగా.. వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా పెంచాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక ప్రతీ కాలేజీలు ల్యాబ్‌ల ఏర్పాటు తప్పనిసరి అని సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమూల మార్పులు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు సెకండియర్‌లోనే ప్రాక్టికల్స్ ఉండగా.. ఈ 2026–2027 విద్యా సంవత్సరం నుంచి ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రతీ వారం.. ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. కేవలం పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులు థియరీ మాత్రమే నేర్చుకుంటారని.. కానీ ల్యాబ్‌లో ప్రాక్టికల్స్ చేస్తేనే వారు ఒక అంశాన్ని ప్రాక్టికల్‌గా అర్థం చేసుకుంటారని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ప్రతీ కాలేజీలో తప్పనిసరిగా ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.కేవలం పుస్తకాల్లోని బొమ్మలు చూసి ఇంటర్ విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటే సరిపోదని.. కనీసం వారానికి 2 రోజులు ల్యాబ్‌కు వెళ్లి ప్రాక్టికల్స్ చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల్లో ల్యాబ్ ప్రాక్టికల్స్ చేయించకుండా కేవలం థియరీ పాఠాలు చెప్పి.. డైరెక్ట్‌గా ఫైనల్ పరీక్షల్లో ప్రాక్టికల్స్‌ను మేనేజ్ చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కొత్త మార్పులకు సంబంధించి.. ఇంటర్ బోర్డు అధికారులు త్వరలోనే గైడ్‌లైన్స్‌ను విడుదల చేయనున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో 3,339 ఇంటర్ కాలేజీల్లో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా.. వారిలో దాదాపు 7 లక్షల మంది ఎంపీసీ, బైపీసీ వంటి సైన్స్ గ్రూపులు చదువుతున్నారు.థియరీ క్లాసులో నేర్చుకున్న అంశాలను అదే వారం ల్యాబ్‌లో ప్రాక్టికల్స్ చేసేలా కొత్త షెడ్యూల్ తయారు చేయనున్నారు. వారానికి 2 లేదా అంతకంటే ఎక్కువ రోజులు ల్యాబ్ సెషన్లు ఉండేలా చర్యలు చేపడుతున్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో బట్టీ విధానం పోయి.. సబ్జెక్టుపై అవగాహన వస్తుందని పేర్కొంటున్నారు. ఈ నిర్ణయంతో సబ్జెక్టుపై విద్యార్థులకు పట్టు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కేవలం ఇంటర్ మార్కులకే కాకుండా.. నేషనల్ లెవల్ ఎంట్రెన్స్ టెస్ట్‌లు అయిన.. నీట్, జేఈఈ వంటి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు.ఇక ఇంటర్ కాలేజీలు రూల్స్ పాటిస్తున్నాయా అని తెలుసుకునేందుకు అధికారులు టెక్నాలజీని ఉపయోగించనున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని ఇంటర్ కాలేజీల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను ఇప్పటికే ఇంటర్ బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో లింక్ చేశారు. షెడ్యూల్ ప్రకారం ప్రాక్టికల్స్ జరుగుతున్నాయా.. విద్యార్థులు ప్రాక్టికల్స్ చేస్తున్నారా అనే అంశాలను బోర్డు అధికారులు మానిటర్ చేయనున్నారు. ఒకవేళ ప్రాక్టికల్స్ చేయించకపోతే సంబంధిత కాలేజీలపై కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా బోర్డు రెడీ అవుతోంది.

# సనత్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ జోరు

**– బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాంగ్రెస్‌లో చేరిక**

సనత్ నగర్ : నియోజకవర్గంలోని అమీర్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు బుట్టి రాజశేఖర్ తన మద్దతుదారులు రమ్య గౌడ్, చక్రధర్ యాదవ్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బుట్టి రాజశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా డాక్టర్ కోట నీలిమ నాయకత్వం, ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న కృషిపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దీపక్ జాన్ మాట్లాడుతూ.. బుట్టి రాజశేఖర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక స్వాగతం పలికారు. డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషకరమని అన్నారు. బుట్టి రాజశేఖర్‌తో పాటు ఆయన మద్దతుదారులు కాంగ్రెస్ కుటుంబంలో చేరడం వల్ల సనత్ నగర్ నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం సమిష్టిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరడం పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగారావు, ఎస్ఆర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు రవికిరణ్ దేవులపల్లి ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో రాష్ట్రం దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి : సామాజిక ఫించన్ల పంపిణీలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పది లక్షల కోట్ల రూపాయల అప్పు పెట్టి వెళ్ళినా ఇచ్చిన మాట ప్రకారం నాలుగువేల రూపాయలను టంచన్ గా ప్రతి నెలా ఒకటవ తేది అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన చెప్పారు. 49వ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పంపిణీ చేశారు. నెల, నెలా పెన్షన్ టైంకు అందుతున్నదా అని లబ్దిదారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రశ్నించగా సక్రమంగా అందుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. నగరంలో 18 వేల 245 మందికి ప్రతి నెలా 8 కోట్ల 12 లక్షల 95 వేల రూపాయలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన రెండేళ్ళలో ఫించన్ల కోసం 68 వేల 597 కోట్లు వ్యయం చేసిందని ఆయన చెప్పారు. ప్రతి నెలా ఫించన్ల కోసం ప్రభుత్వం 2 వేల 700 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని ఆయన చెప్పారు. మొదటి తారీఖు సెలవు దినం అయితే ముందు రోజే పెన్షన్స్ అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదని రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ ను తొలి నెల నుంచే ప్రభుత్వం ఇస్తోందని ఆమె చెప్పారు. నగరంలో 18వేలకు పైగా లబ్దిదారులకు ఉదయం 7 గంటల నుంచే పెన్షన్ సచివాలయ సిబ్బంది అందిస్తున్నారని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి చెప్పారు. డ్రైనేజీ, రోడ్డు సమస్యను స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ కుమారమ్మ, మాజీ కార్పోరేటర్ అన్నా అనిత, ఏపీయూఎఫ్ఐడిసి డైరెక్టర్ చందన, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హాట్‌కేకుల్లా మోకిల లేఅవుట్‌లో ప్లాట్లు

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర పరిధిలో రియల్ ఎస్టేట్ జోరందుకుంది. ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉన్న ప్రాంతాలకు డిమాండ్ ఏమాత్రం తగ్గలేదని తాజా హెచ్ఎండీఏ ప్లాట్ల వేలం స్పష్టం చేసింది. హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసిన మోకిల లేఅవుట్‌లో ప్లాట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం సర్వే నంబరు 96/ఏ పరిధిలో మొత్తం 100 ప్లాట్ల విక్రయానికి హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రెండు విడతల్లో నిర్వహించిన ఈ–వేలంలో ఉంచిన 50 ప్లాట్లూ పూర్తిగా విక్రయమయ్యాయి. మార్కెట్ వర్గాల అంచనాలను మించి కొనుగోలుదారులు ఈ వేలంలో పోటీ పడటం విశేషం.

మోకిల ప్రాంతం గచ్చిబౌలి, కోకాపేట, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ హబ్‌లకు అతి సమీపంలో ఉండటంతో ఇక్కడి భూములకు భారీ డిమాండ్ ఏర్పడింది. 300 నుంచి 500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్లాట్లను కొనుగోలు చేసేందుకు ఐటీ ఉద్యోగులు, ప్రముఖ స్థిరాస్తి వ్యాపారులు,

ఎన్ఆర్ఐలు భారీగా ఆసక్తి చూపించారు. హెచ్ఎండీఏ ఈ ప్లాట్లకు కనీస ధరగా చదరపు గజానికి రూ.50 వేలుగా నిర్ణయించింది. అలాగే ఒక్కో ప్లాట్‌కు దరావత్తు కింద రూ.5 లక్షలు ఫిక్స్ చేసింది. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడి, ధరలు ఆకాశాన్నంటుతాయనే నమ్మకంతో ఇన్వెస్టర్లు పోటీపడి మరీ ప్లాట్లను చేజిక్కించుకున్నారు.గతంలో మోకిల లేఅవుట్‌లో జరిగిన 100 ప్లాట్ల వేలంలో చదరపు గజం గరిష్టంగా రూ.లక్ష పలకగా, కనిష్టంగా రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు ధర పలికింది. అయితే.. ఆ సమయంలో కొందరు నకిలీ కొనుగోలుదారులు ఉద్దేశపూర్వకంగా రేట్లు పెంచేసి కృత్రిమ డిమాండ్‌ను సృష్టించారు. తీరా వేలం ముగిశాక, నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన మిగతా సొమ్మును చెల్లించకుండా చేతులెత్తేశారు. ఈ వ్యవహారం అధికారుల దృష్టికి రావడంతో ఆయా ప్లాట్ల కేటాయింపులను రద్దు చేశారు.ఈ తరహా మోసాలకు, కృత్రిమ ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయడానికి హెచ్ఎండీఏ ఈసారి పక్కా వ్యూహంతో ముందడుగు వేసింది. అందులో భాగంగానే దరావత్తు మొత్తాన్ని భారీగా పెంచింది.

దీనివల్ల కేవలం నిజమైన, ఆర్థిక స్థోమత కలిగిన కొనుగోలుదారులు మాత్రమే వేలంలో పాల్గొన్నారు. సోమవారం నాటి వేలం విజయవంతం కావడంతో.. నేడు నిర్వహించబోయే మిగిలిన 50 ప్లాట్ల వేలంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

అయితే ఈ రెండో విడతకు సంబంధించిన గరిష్ట ధరను అధికారులు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు.

రెండు రోజుల క్రితమే మేడిపల్లిలో హెచ్ఎండీఏ వేలం వేసిన 68 ప్లాట్లలో 63 ప్లాట్లు విజయవంతంగా అమ్ముడయ్యాయి. ఇప్పుడు మోకిలలోనూ అదే స్థాయి డిమాండ్ కనిపించడంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించిందనే అంచనాలను పెట్టుబడిదారులు తిప్పికొట్టారు.

# కులాలు లేకుండా రాజకీయం సాధ్యమేనా?

విజయవాడ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యం ఆంధ్రప్రదేశ్ లో నెరవేరుతుందా? అన్నది ఇప్పుడు సందేహంగా మారింది. కులాల ప్రస్తావన చేయకుండానే రాజకీయాలు చేస్తానని పవన్ కల్యాణ్ చెప్పడం ఆచరణలో సాధ్యమేనా? అన్న చర్చ జరుగుతుంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అంటే కులాలతో ముడిపడి ఉన్న రాజకీయం. గత కొన్ని దశాబ్దాలుగా కులాల మధ్యనే రాజకీయం నడుస్తుంది. ఇప్పుడు పవన్ కల్యాణ్ కుల జాడ్యాన్ని కూకటి వేళ్లతో పీకివేయాలని ప్రయత్నించడం సాహసోపేతమైన చర్యగానే చూడాలి. ఆంధ్రప్రదేశ్ లో ఏ రాజకీయ పార్టీ అయినా కులం పునాదుల మీద నడవాల్సిందే. కొన్ని ఏళ్లుగా అన్ని పార్టీలూ అదే కోవలో నడుస్తున్నాయి కానీ ఇటీవల పవన్ కల్యాణ్ తాను కులం ప్రస్తావన లేకుండానే రాజకీయాలు చేస్తానని చెప్పడం ఒకింత ఆశ్చర్యకరమే. కులాలు పేరు చెప్పి తాను ఓట్లు అడగనని కూడా పవన్ కల్యాణ్ అనడం వచ్చే ఎన్నికల ప్రచారం వరకూ ఆగాల్సిందే. ఎందుకంటే గత ఎన్నికల్లోనూ పవన్ కల్యాణ్ కులం ప్రస్తావన తెస్తూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ట్రోల్ చేస్తున్నారు. కానీ వచ్చే ఎన్నికల్లోనూ కాపు సామాజికవర్గం అండ పవన్ కల్యాణ్ కు అసవరం ఉంటుంది. అప్పుడు ఏం చేస్తారన్నది జనసైనికుల్లోనూ చర్చ మొదలయింది. అయితే పవన్ కల్యాణ్ కు సినిమాల పరంగా కులాలకు, మతాలకు అతీతంగా అభిమానులు ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ రాజకీయాలకు వచ్చే సరికి వేరుగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకున్న కాపు సామాజికవర్గాన్ని తెలివైన ఏ రాజకీయ నాయకుడు దూరం చేసుకోరు. పవన్ కల్యాణ్ కూడా అదే విశ్వాసంతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల సమయానికి తనను వదిలి వెళ్లరన్న ధీమాలో ఆయన ఉన్నారు. కేవలం కాపు సామాజికవర్గం ఓట్లతోనే ఎవరూ గెలవలేరన్న పవన్ కల్యాణ్ మాటల్లోనూ నిజం లేకపోలేదు. అందుకే ముందుగా మిగిలిన సామాజికవర్గ ఓటర్లను దగ్గరకు తీసుకోవడం ప్రధమ లక్ష్యంగా పవన్ కల్యాణ్ పెట్టుకున్నట్లు కనపడుతుంది. చివరకు కాపులు తనను వీడి పోరన్న నమ్మకమే పవన్ ను నోట ఆ మాట పలకిస్తుందంటున్నారు. మరి ఎన్నికల నాటికి పవన్ మాట తీరు ఎలా మారుతుందన్నది చూడాలి.

**నాయకత్వ లక్షణాలపై 3 రకాల అప్లికేషన్లు...**మీరు జనసేన కార్యకర్తా.. నేతగా ఎదగాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం. అప్లికేషన్ సమర్పించండి అంటోంది ఆ పార్టీ అధిష్టానం. పైస్థాయిలో ఉండే లీడర్లు.. కిందిస్థాయి నేతలను నియమించడం, అన్ని పార్టీల్లో ఆనవాయితీగా వస్తోంది. అయితే జనసేన కార్యకర్తల నుంచే నేతలు పుట్టుకురావాలనే ఆలోచనకు, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. ఓ ఆకారం ఇచ్చారు. దీంతో కార్యకర్తలను మాత్రమే కాదు.. పార్టీ కోసం నాయకులను తయారుచేసే ఫ్యాక్టరీగా జనసేన మారుతోంది. దీనిలో భాగంగా క్షేత్రస్థాయిలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్, మండల, గ్రామస్థాయిలో నేతలుగా ఎదగాలనే ఆసక్తి, రాజకీయ శక్తి ఉన్న జనసైనికులు, వీర మహిళలను ప్రోత్సహిస్తోంది.అభ్యర్థుల నుంచి ఐదు రోజుల పాటు అప్లికేషన్లు తీసుకుంటారు. దీనికోసం క్షేత్రస్థాయిలో 32మందితో పరిశీలన కమిటీ ఏర్పాటుచేశారు. అప్లికేషన్ తీసుకున్నాక, కార్యకర్తలు ఏ ఉద్దేశంతో వస్తున్నారు.. ఎలా పనిచేస్తారు.. వాళ్ల నాయకత్వ లక్షణాలపై స్క్రూటినీ చేస్తారు. దీనికోసం మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో మూడు రకాల డెస్కులు ఏర్పాటుచేశారు. అక్కడ మూడు రకాల అప్లికేషన్లు ఇస్తారు. ఎవరు ఏ కేటగిరీ కింద అప్లయ్ చేయాలనుకుంటే, ఆ అప్లికేషన్ తీసుకోవచ్చు.పార్లమెంట్ స్థాయి నాయకులు, అసెంబ్లీ స్థాయి నాయకులు, మండల, గ్రామస్థాయి?ఇలా రకరకాల స్థాయిల్లో నాయకులను నియమించుకునేందుకు, పార్టీ శ్రేణుల్లో ఆసక్తి ఉన్నవారి నుంచి అప్లికేషన్లు స్వీకరిస్తామన్నారు మంత్రి కందుల దుర్గేష్.క్షేత్రస్థాయిలో నాయకులను నియమించడంలో, పవన్ కల్యాణ్ నిర్ణయమే ఫైనల్ అని మంత్రి తేల్చిచెప్పారు. కార్యకర్తలే నేతలుగా ఎదిగితే?క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందనే ఆలోచనతో జనసేన ఈ కార్యాచరణ చేపట్టింది.

# జగన్ పాదయాత్రపై తర్జనభర్జనలు



కడప : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పాదయాత్రలకు ఎప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. ప్రజలతో నేరుగా కలిసే అవకాశాన్ని కల్పించే ఈ విధానాన్ని గతంలో పలువురు నాయకులు విజయవంతంగా ఉపయోగించారు. ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేపట్టే అవకాశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. అధికారాన్ని కోల్పోయిన తర్వాత పార్టీని మళ్లీ ప్రజలకు మరింత దగ్గర చేయాలనే ఆలోచనలో వైసీపీ ఉన్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గత ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ శ్రేణులను మరింత చురుకుగా మార్చాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వైసీపీలో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం, భవిష్యత్ ఎన్నికలకు బలమైన పునాది వేయడం వంటి లక్ష్యాలతో పాదయాత్రను ఒక రాజకీయ సాధనంగా పరిశీలిస్తున్నారనే ప్రచారం కొనసాగుతోంది.జగన్ గతంలో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చిందని పార్టీ నాయకులు తరచూ గుర్తుచేస్తుంటారు. ఆ యాత్ర ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకోవడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పార్టీకి బలమైన మద్దతు లభించిందని వారు భావిస్తున్నారు. అదే అనుభవాన్ని మరోసారి ఉపయోగించుకోవచ్చా అనే అంశంపై అంతర్గతంగా చర్చ జరుగుతోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి.ఇటీవల వివిధ జిల్లాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో కూడా సంస్థాగత బలోపేతంపై ఎక్కువగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, స్థానిక సమస్యలపై స్పందించడం, ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం.అయితే పాదయాత్రపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. పార్టీ నాయకత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వచ్చే వరకు ఇవన్నీ రాజకీయ చర్చలుగానే పరిగణించాల్సి ఉంటుంది. అయినప్పటికీ, అలాంటి కార్యక్రమం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు అధికార కూటమి కూడా ప్రజల్లో తమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా తీసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా వైసీపీ కూడా ప్రజల మధ్య తన ఉనికిని బలంగా చాటుకోవడానికి కొత్త వ్యూహాలు అమలు చేయాల్సిన పరిస్థితి ఉందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. పాదయాత్ర వంటి కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశాన్ని కూడా కల్పిస్తాయని వారు అభిప్రాయపడుతున్నారు.రానున్న ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే తమ కార్యాచరణను ప్రారంభించాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం, స్థానిక సమస్యలను గుర్తించడం, పార్టీ బలాన్ని పెంచడం వంటి లక్ష్యాలతో అన్ని పార్టీలు ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జగన్ భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ఎలా ఉండబోతుందనే అంశంపై ఆసక్తి నెలకొంది. పాదయాత్రకు సంబంధించి అధికారిక ప్రకటన వస్తుందా లేదా అన్నది రానున్న రోజుల్లో తేలే అవకాశం ఉంది.

# స్థానిక సంస్థల ఎన్నికలపై మీనమేషాలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల జైత్రయాత్ర తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా ప్రస్తుతం ఎలాంటి అడ్డంకులు లేవు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో కూటమికి అనుకూల గాలి స్పష్టంగా వీస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని మెజారిటీ పంచాయతీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు మున్సిపల్ సంస్థల పదవీ కాలం ముగిసిపోయి, స్థానిక సంస్థలన్నీ ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లాయి. సాధారణంగా ఇలాంటి క్లీన్ పొలిటికల్ అట్మాస్ఫియర్ ఉన్నప్పుడు ఏ అధికార పార్టీ అయినా తక్షణమే స్థానిక ఎన్నికలు జరిపి కింది స్థాయి వరకు అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని చూస్తుంది. కానీ, ఏపీలో మాత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎప్పుడు అంతర్గత సమీక్షలు జరిగినా మరో రెండు, మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు అని చెబుతారు కానీ.. అడుగు ముందుకు పడటం లేదు. వేసవి సెలవుల కాలంలోనే పంచాయతీ, పురపాలక ఎన్నికలను పూర్తి చేసి ఉంటే అడ్మినిస్ట్రేటివ్ పరంగా ఎంతో అనుకూలంగా ఉండేది. అయినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయకపోవడం వెనుక ప్రధాన కారణం వైసీపీ లోకల్ క్యాడర్ ను మరింత అలసిపోయేలా చేయడమేనని అనుకుంటున్నారు. మరికొన్నాళ్ల పాటు ప్రత్యేకాధికారుల పాలన కొనసాగిస్తూ, గత ప్రభుత్వ అవినీతిపై విచారణలు జరిపి, లీగల్‌గా వారిని కట్టడి చేయడం ద్వారా.. వైసీపీకి కనీసం పోటీ చేసే ఓపిక లేకుండా చేసే ప్లాన్ ఉందన్న అభిప్రాయం వినిపిస్?తంది. మరోవైపు, స్థానిక ఎన్నికల జాప్యం వెనుక కూటమి అంతర్గత సమీకరణాల లెక్కలు కూడా ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల పంపకం పైస్థాయిలో సజావుగా సాగిపోయింది కానీ, గ్రామ స్థాయికి వచ్చేసరికి టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య టికెట్ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. ప్రతి ఊరిలోనూ ప్రెసిడెంట్ సీటు కోసం, ప్రతి డివిజన్‌లోనూ కార్పొరేటర్ సీటు కోసం ఇరు పార్టీల స్థానిక నేతలు పట్టుబడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ ఎన్నికలు పెడితే తమ్ముళ్ల మధ్య కొత్త పంచాయతీలు మొదలై కూటమి సఖ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియను ముగించి, కీలక నేతలకు వివిధ కార్పొరేషన్లలో సర్దుబాటు చేసిన తర్వాత.. నియోజకవర్గాల వారీగా పూర్తి సమన్వయం కుదిరినప్పుడే స్థానిక సంస్థల బరిలోకి దిగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చినట్లు సమాచారం.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సూపర్ సిక్స్ హామీల అమలు కూడా ఈ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ప్రస్తుతానికి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పునరుద్ధరణపైనే పూర్తి నిధులు, శ్రద్ధ పెడుతోంది. స్థానిక ఎన్నికలు వస్తే ప్రభుత్వ యంత్రాంగం అంతా మళ్లీ కోడ్ పరిధిలోకి వెళ్లిపోతుంది, పరిపాలన స్తంభిస్తుంది. అలా కాకుండా, మొదట ప్రభుత్వ గ్యారంటీల అమలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రజల్లో పూర్తి స్థాయి నమ్మకం సంపాదించిన తర్వాత.. ఆ ఊపులోనే స్థానిక ఎన్నికలను ఏకపక్షంగా స్వీప్ చేయాలనేది చంద్రబాబు అసలు వ్యూహం చంద్రబాబు నాయుడు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, శత్రువు పూర్తిగా బలహీనపడే వరకు, తన కూటమి శ్రేణులు పూర్తి సమన్వయానికి వచ్చే వరకు ఓపికగా వేచి చూస్తున్నారు. బడ్జెట్ ఆమోదం, నామినేటెడ్ పదవుల ప్రక్రియ ముగిసిన తర్వాత.. బహుశా ఈ ఏడాది ఆఖర్లో లేదా వచ్చే ఏడాది ప్రారంభంలోనే స్థానిక సమరానికి శంఖారావం పూరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతవరకు ప్రత్యేకాధికారుల ద్వారానే గ్రామాలు, నగరాల్లో కూటమి మార్క్ పాలనను జనానికి రుచి చూపించాలనేదే ప్రభుత్వ ప్రస్తుత రోడ్ మ్యాప్ అనుకోవచ్చు.

# సునీల్ కు షాకిచ్చిన భార్య

అమరావతి : ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్.. గతంలో ఆయన సీఐడీ చీఫ్‌గా పనిచేశారు. ఆ సమయంలో రఘు రామను లక్ష్యంగా చేసుకున్నారన్న వాదన ఉంది. వైసీపీ నేతలకు సహకరించి ఆయనను వేధించారని కేసు కూడా నమోదైంది. ఇదిలావుంటే, కూటమి సర్కారు వచ్చిన త ర్వాత.. ఆయనను సస్పెండ్ చేశారు. గతంలో అగ్నిమాపక శాఖ డీజీగా ఉన్న సమయంలో ఉన్నతాధికారులకు చెప్పకుండానే విదేశాలకు వెళ్లారన్నది ఆయనపై ఉన్న మరో ఆరోపణ.ప్రస్తుతం ఈ విషయంపైనే ప్రభుత్వం విచారణ చేస్తోంది. కోర్టులో ఈ కేసు పెండింగులో ఉంది. ఇంతలోనే సునీల్ కుమార్ రిటైరయ్యారు. అయితే.. ఆయనకు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిలుపుదల చేయరాదని, రిటైర్మెంట్ విషయంలో కేసులను చూపించి ఇబ్బందులు కలిగించరాదని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అయితే.. అసలు సమస్య ఐపీఎస్ సునీల్ కుమార్ సతీమణి నుంచే ఎదురైంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద దక్కే సుమారు కోటి రూపాయలకు పైగా సొమ్మును నిలుపుదల చేయాలంటూ ఆమె ప్రభుత్వానికి విన్నించారు.ఈ మేరకు సునీల్ సతీమణి అరుణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. తన భర్తతో తనకు కుటుంబ పరమైన వివాదాలు ఉన్నాయని.. 2017లోనే తాను కోర్టును ఆశ్రయించి గృహ హింస చట్టం కింద కేసు పెట్టానని పేర్కొన్నారు. ఈ కేసులో పెండింగులో ఉన్న నేపథ్యంలో బెనిఫిట్స్‌ను నిలుపుదల చేయాలని కోరారు. ఒకవేళ ఇప్పుడే ఆ సొమ్మును ఆయనకు ఇచ్చేస్తే భవిష్యత్తులో తనకు ఇబ్బంది ఏర్పడుతుందని.. ఆ సొమ్మును ఇతరుల ఖాతాలకు మళ్లించే ప్రమాదం ఉందని అరుణ పేర్కొన్నారు. తన జీవించే హక్కును దృష్టిలో పెట్టుకొని.. సునీల్‌కుమార్ రిటైర్మెంటు బెనిఫిట్స్‌ను నిలుపుదల చేయాలని ఆమె కోరారు.ఈ లేఖను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం బెనిఫిట్స్‌ను నిలుపుదల చేస్తూ.. సోమవారం మరో ఉత్తర్వు జారీ చేసింది. దీంతో సునీల్‌కు సొమ్ము విడుదల వ్యవహారం సంకటంగా మారింది. అయితే.. ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకునే అవకాశాలు చాలా తక్కువ. గతంలో సుప్రీంకోర్టు కూడా ఉద్యోగి జీత భత్యాలు సహా.. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై ఆ ఉద్యోగికి మాత్రమే హక్కు ఉంటుందని.. స్పష్టం చేసింది. ఈ నిధులను ఆపేందుకు లేదా వేరే వారికి బదిలీ చేసేందుకు సంపూర్ణ హక్కు ఉద్యోగికి మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది. దరిమిలా.. ఇప్పుడు సర్కారు ఏం చేస్తుందన్నది చూడాలి.

ఇక సినిమా కష్టాలే

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేసిన సునీల్ కుమార్.. అప్పట్లో ప్రతిపక్ష నేతలను, విమర్శకులను తీవ్రంగా టార్గెట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును నాటి కస్టడీలో భౌతికంగా హింసించిన కేసులో సునీల్ కుమార్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆయన ఇప్పటికే గుంటూరు సీసీఎస్ పోలీసుల ముందు విచారణకు కూడా హాజరయ్యారు. ఒకవేళ ఆయన ఏదైనా రాజకీయ పార్టీలో చేరి మైక్ పట్టుకుందామని భావించినా.. ఈ కస్టోడియల్ టార్చర్ కేసుతో పాటు అగ్రిగోల్డ్ బాధితుల రిలీఫ్ ఫండ్స్ దుర్వినియోగానికి సంబంధించి అవినీతి నిరోధక శాఖ జరుపుతున్న అధికారిక విచారణలు ఆయనకు నిరంతరం చట్టపరమైన చిక్కులను తెచ్చిపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.సునీల్ కుమార్ రాజకీయ భవిష్యత్తుకు కేవలం ప్రభుత్వ పరమైన కేసులే కాకుండా.. క్షేత్రస్థాయిలో సొంత సామాజికవర్గ సీనియర్ లీడర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దళిత అజెండాతో ఆయన నడుపుతున్న అంబేడ్కర్ ఇండియా మిషన్ అనే సంస్థ వెనుక ఉన్న అసలు రహస్యాలను దళిత నేతలే బట్టబయలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి గోదావరి జిల్లాల సీనియర్ దళిత నేత, మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ కుమారులు గత కొన్ని వారాలుగా సోషల్ మీడియా వేదికగా సునీల్ కుమార్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పొలిటికల్ వార్ నడుపుతున్నారు. ఒక ఐపీఎస్ అధికారిగా ఉంటూ సునీల్ కుమార్ నడిపిన మత సంస్థల వివరాలు, దానికి విదేశాల నుండి వచ్చినట్లు చెప్తున్న నిధులు, భారీ ఆర్థిక లావాదేవీలు, యన కూడబెట్టిన బినామీ ఆస్తుల లెక్కలను ఆధారాలతో సహా పబ్లిక్ డొమైన్‌లోకి తీసుకువచ్చారు. దళితుల సంక్షేమం పేరిట సునీల్ కుమార్ తన సొంత సామ్రాజ్యాన్ని ఏ విధంగా నిర్మించుకున్నారనే అంశంపై హర్షకుమార్ వర్గం చేసిన దాడులు ఆయన సామాజిక క్రెడిబిలిటీని తీవ్రంగా దెబ్బతీశాయి. ఇప్పటివరకు ఐపీఎస్ హోదా, సర్వీస్ రూల్స్ అడ్డం పెట్టుకుని తనపై వచ్చే ఆరోపణలను సాంకేతికంగా ఎదుర్కొన్న సునీల్ కుమార్‌కు.. ఇకపై అలాంటి రక్షణ కవచాలేవీ ఉండవు. సాధారణ పౌరుడిగా మారిన తరుణంలో.. ప్రభుత్వం ఆయన ఆర్థిక మూలాలను, ట్రస్టుల వెనుక ఉన్న విదేశీ ఫండింగ్ నెట్‌వర్క్‌ను లోతుగా తవ్వేందుకు సిద్ధమవుతోంది. ఈ లెక్కలన్నీ పూర్తిగా బయటకు తీసి ప్రజల ముందు పెడితే.. పీవీ సునీల్ కుమార్‌కుసామాజికంగా ఎలాంటి గౌరవం ఇవ్వాలో, ఆయనను నాయకుడిగా అంగీకరించాలో లేదో ప్రజలే స్వయంగా తేల్చుకుంటారు. ఖాకీ చొక్కా విడిచాక సింహంలా రాజకీయాల్లోకి వద్దామనుకున్న మాజీ ఐపీఎస్ అధికారి.. ఇప్పుడు చుట్టుముట్టిన లీగల్ కేసులు, ఆస్తుల వివాదాల చక్రబంధం నుండి ఎలా బయటపడతారనేది ఆయన చేతుల్లోనే ఉంది.

# భారీగా తగ్గిన పోర్టుల పరిధి

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రామాయపట్నం, మచిలీపట్నం ఓడరేవుల నోటిఫైడ్ పరిధిని ప్రభుత్వం భారీగా తగ్గించింది. గత ప్రభుత్వం ఈ పోర్టుల పరిధిని అత్యధిక కిలోమీటర్ల మేర విస్తరిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్లను సవరిస్తూ కూటమి ప్రభుత్వం తాజా ఉత్తర్వులు ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం రెండు పోర్టుల పరిధిని చెరి 15 కిలోమీటర్లకు పరిమితం చేశారు. గతంలో రామాయపట్నం నాన్-మేజర్ పోర్టు పరిధిని సముద్ర తీరం వెంబడి ఏకంగా 51 కిలోమీటర్ల మేర విస్తరిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు.అయితే ఇంత పెద్ద పరిధి అవసరం లేదని భావించిన ప్రస్తుత ప్రభుత్వం, దానిని కేవలం 15 కిలోమీటర్లకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే విధంగా కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం పోర్టు పరిధిని కూడా గతంలో సముద్ర తీరం వెంబడి 64 కిలోమీటర్ల మేర నోటిఫై చేశారు. తాజా ఉత్తర్వుల ప్రకారం ఈ విస్తీర్ణాన్ని కూడా భారీగా తగ్గించి, కేవలం 15 కిలోమీటర్లకే పరిమితం చేశారు. పరిధి తగ్గించడానికి గల ప్రధాన కారణాలు ఒకసారి చూస్తే.. పోర్టుల పరిధి 50 నుండి 64 కిలోమీటర్ల మేర ఉండటం వల్ల ఆయా తీర ప్రాంతాల్లో స్థానిక మత్స్యకారులు వేటాడటానికి, బోట్లు నిలువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.వారి జీవనోపాధి దెబ్బతినకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పోర్టుల పరిధి ఎక్కువగా ఉంటే ఆ పరిధిలో కొత్తగా ఫిషింగ్ హార్బర్లు, జెట్టీల నిర్మాణానికి సాంకేతిక, చట్టపరమైన ఇబ్బందులు వస్తాయి. ఇప్పుడు పరిధి తగ్గించడం వల్ల తీరప్రాంతంలో ఇతర అభివృద్ధి పనులకు మార్గం సుగమమైంది. ఓడరేవుల నిర్వహణ, భద్రత మరియు పరిపాలన కేవలం పోర్టు అవసరాలకే పరిమితం కావడం వల్ల పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పోర్టుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకం కలగదని, అదే సమయంలో స్థానిక మత్స్యకార గ్రామాలకు పెద్ద ఊరట లభిస్తుందని తీరప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాజధాని పనులు...ఎవరి ట్రాప్ లో ఎవరు?

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని అమరావతి చాప్టర్ ఎప్పుడూ అత్యంత సున్నితమైన, ఉద్వేగభరితమైన అంశం. సార్వత్రిక ఎన్నికల్లో చారిత్రాత్మక పరాజయం తర్వాత కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు, చేస్తున్న పర్యటనలు ఆ పార్టీకి మేలు చేయడం పక్కన పెడితే.. ప్రజల్లోకి తీవ్రమైన చర్చకు కారణం అవుతున్నాయి. తాజాగా అమరావతి పరిధిలో వైసీపీ నేతలు చేపట్టిన పర్యటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయడం, దానిని అడ్డం పెట్టుకుని అధికార తెలుగుదేశం పార్టీ కూటమి తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగడం ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాజధాని విషయంలో వైసీపీ ఏం చేసినా అది ఆ పార్టీకే సెల్ఫ్ గోల్ లా మారుతోందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. అమరావతి రాజధానికి భూములు ఇవ్వడానికి ఇష్టపడని అతికొద్ది మంది వ్యక్తులను, తమ పార్టీ సానుభూతిపరులను తెరపైకి తెచ్చి వైసీపీ సరికొత్త రాజకీయ నాటకానికి తెరలేపిందని టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో పనులు శరవేగంగా పుంజుకుంటున్న తరుణంలో.. ఎలాగైనా ఈ పనులను అడ్డుకోవాలని, ఇక్కడ మళ్లీ వివాదాలు రాజేయాలనే కుట్రతోనే వైసీపీ నేతలు ఈ పర్యటనలు పెట్టుకున్నారని టీడీపీ నేతలు అంటున్నామని. తాము అధికారంలో ఉంటే మావిగన్ అంటామని, విపక్షంలో ఉంటే మళ్లీ అమరావతి ఆపేస్తామని మాట్లాడే నేతలు ఇక్కడికి వస్తే.. సహజంగానే రైతులు, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని కూటమి శ్రేణులు వాదిస్తున్నాయి.వైసీపీ నేతల పర్యటనలో స్థానిక రైతులు కాకుండా.. గతంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై భౌతిక దాడులకు పాల్పడిన నిందితులు, పలువురు పేరుమోసిన రౌడీషీటర్లు ఉండటం ఆ పార్టీని మరింతగా డిఫెన్స్‌లో పడేసింది. శాంతిభద్రతల సమస్యను సృష్టించడానికే రౌడీ మూకలతో రాజధాని గ్రామాల్లోకి వచ్చారనే విమర్శలకు వైసీపీ బలమైన కౌంటర్ ఇచ్చుకోలేకపోయింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో వైసీపీ వ్యూహాత్మకంగా తీవ్రమైన పొరపాటు చేసింది. నిజంగానే అమరావతి పరిధిలో భూ నష్టపరిహారం లేదా ల్యాండ్ పూలింగ్ విషయంలో ఎవరికైనా అన్యాయం జరిగి ఉంటే, వారు న్యాయపోరాటం చేసుకోవడానికి లీగల్ సెల్ ద్వారా సహాయం చేయడం పూర్తిగా వేరు.కానీ, అలా కాకుండా వందలాది మంది అనుచరులతో, వివాదాస్పద వ్యక్తులతో రాజధాని ప్రాంతంలోకి ప్రవేశించి ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించడం ద్వారా.. రాజధాని అభివృద్ధికి తాము పూర్తిగా వ్యతిరేకమనే పాత ముద్రను వైసీపీ స్వయంగా మరింత బలోపేతం చేసుకున్నట్లయింది. ఇది చంద్రబాబు ప్రభుత్వానికి రాజకీయంగా ఒక అయాచిత అస్త్రాన్ని అందించింది. టీడీపీకి విమర్శలు గుప్పించడానికి మంచి అవకాశం దొరికింది. ఐదేళ్ల పాటు అమరావతిని శ్మశానం అని, 'భూ కుంభకోణం' అని అవహేళన చేసిన వైసీపీ.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఇక్కడ తిరుగుతోందని మంత్రులు లోకేష్, నారాయణలు నిలదీస్తున్నారు. తాము అమరావతిని గ్లోబల్ సిటీగా మారుస్తుంటే.. వైసీపీ మళ్లీ విధ్వంసానికి ప్లాన్ చేస్తోందని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో టీడీపీ విజయవంతమైంది. దీనివల్ల అమరావతి సెంటిమెంట్ ఉన్న కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీపై మరింత వ్యతిరేకత పెరుగుతుందని టీడీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రాజధాని అమరావతి విషయంలో వైఎస్సార్సీపీ ఒక స్పష్టమైన, స్థిరమైన విధానానికి రావలసిన అవసరం ఉందని పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు.

# మళ్లీ రియాల్టి జోష్..

అనంతపురం : బెంగళూరు-హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలోని అనంతపురం, పెనుకొండ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని నెలలుగా స్తబ్దంగా ఉన్న స్థిరాస్తి మార్కెట్ ఈ జూన్ నెలలో మళ్లీ ఊహించని రీతిలో పుంజుకుంది. సార్వత్రిక ఎన్నికల అనంతర పరిణామాలు, పారిశ్రామిక విధానాలపై స్పష్టత రావడంతో పారిశ్రామిక జోన్ల సమీపంలో ల్యాండ్ మార్కెట్ ఒక్కసారిగా క్రయవిక్రయాలతో బిజీగా మారింది. నిన్నటివరకు నిస్తేజంగా కనిపించిన వెంచర్లు, ల్యాండ్ కన్వర్షన్ ప్రాజెక్టులు ఇప్పుడు మదుపరుల రాకతో మళ్లీ పాత వైభవాన్ని సంతరించుకుంటున్నాయి.ఈ మార్కెట్ రికవరీకి ప్రధాన కారణం ఇక్కడి పారిశ్రామిక రంగంలో పెరుగుతున్న ఉపాధి అవకాశాలేనని జిల్లా పారిశ్రామిక వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమలతో పాటు, కొరియన్ కంపెనీల విస్తరణ, రక్షణ రంగ సంస్థల రాకతో పెనుకొండ, హిందూపూర్, అనంతపురం రూరల్ పరిధిలోని ఇండస్ట్రియల్ హబ్‌లలో కొత్త ప్రాజెక్టులు వేగం పుంజుకున్నాయి. దీంతో ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వస్తున్న పారిశ్రామిక కార్మికులు, టెక్నీషియన్లు, ఉన్నతాధికారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.ఈ ఉద్యోగుల వలసల కారణంగా పెనుకొండ టౌన్ , నేషనల్ హైవేకి ఆనుకుని ఉన్న పరిసర గ్రామాల్లో ఇండ్ల అద్దెలకు పరీతమైన డిమాండ్ ఏర్పడింది. సింగిల్ బెడ్‌రూమ్, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లతో పాటు బ్యాచిలర్ రూమ్‌ల కోసం కంపెనీలు ముందస్తుగా అగ్రిమెంట్లు చేసుకుంటుండటంతో ఇండ్ల యజమానులకు మంచి అద్దెలు లభిస్తున్నాయి.

ఇదే సమయంలో, ఇండస్ట్రియల్ జోన్లలో పనిచేసే మధ్యతరగతి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని రియల్టర్లు చిన్న ప్లాట్ల విక్రయాలను ముమ్మరం చేశారు.తక్కువ బడ్జెట్‌లో, సులభ వాయిదాల పద్ధతిలో దొరికే 100 నుంచి 150 చదరపు గజాల ప్లాట్ల కొనుగోళ్లకు ఇక్కడి స్థానిక ఉద్యోగులు, చిన్న వ్యాపారస్తులు విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు.



## రాంసాగర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన.

### రాయపోల్ ఎంపీడీఓ శ్రీనివాస్.

సిద్దిపేట ప్రజాకలం జూలై 02.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామపంచాయతీలో గురువారం ఘన వ్యర్థాల నిర్వహణ--2026పై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీఓ డా. చిలుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ భాగన్నగారి నరేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక జాగ్రత్త చెత్తను వేర్వేరుగా సేకరించడం, ఇంటి వద్దే చెత్తను వర్గీకరించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, కంపోస్టింగ్ పద్ధతులు, గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి సంబంధించిన సమాచారం, ఓటరు జాబితా సవరణలు తదితర సేవల కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వీఓఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్‌లో దౌల్తాబాద్‌కు కీలక పదవులు.

సిద్దిపేట ప్రజాకలం జూలై 02.

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీలో దౌల్తాబాద్ మండలానికి చెందిన ఇద్దరు నాయకులకు కీలక పదవులు దక్కాయి. మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు



పడాల రాములును జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా, యువ నాయకుడు గణేష్ పంచమిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర పార్టీ నాయకత్వం నియమించింది. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ బలోపేతానికి ఎంతోకాలంగా కృషి చేస్తున్న నాయకులకు తగిన గుర్తింపు లభించిందని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు చేరువ కావడంలో పడాల రాములు, గణేష్ పంచమి కీలక పాత్ర పోషించారని నాయకులు పేర్కొన్నారు. వారి నియామకం దౌల్తాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పడాల రాములు, గణేష్ పంచమి మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని వారు స్పష్టం చేశారు. అవసరమైతే దీనికి పత్రికల్లో ప్రచురించే విధంగా మరింత వార్తా శైలిలో హెడ్డింగ్, ఉపశీర్షికలతో కూడా సిద్ధం చేయగలను.

## చిన్న కిష్టాపూర్‌లో బెల్ట్ షాపులపై దాడులు.. అక్రమ మద్యం స్వాధీనం..

గజ్వేల్ నియోజకవర్గం:02 జులై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం చిన్న కిష్టాపూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న రెండు బెల్ట్ షాపులపై అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పాపాగోని వెంకట్ గౌడ్ వద్ద నుంచి 14 లీటర్ల మాక్సియం, పాపాగోని చంద్ర గౌడ్ వద్ద నుంచి 10 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేశారు. గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ఇటువంటి దాడులు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## మద్దులపల్లి లో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి, పలిమెల ఎస్సై శశాంక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత మత్తుకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.గ్రామంలో గుడుంబా విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, గుడుంబా అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతి వాహనానికి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వెంటనే లైసెన్స్ పొందాలని సూచించారు.

# బిస్లరీ యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### - సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

### - చలో జాయింట్ లేబర్ కమిషనర్ సందర్భంగా బిస్లరీ కార్మికుల భారీ ధర్నా.

సంగారెడ్డి ప్రతినిధి జులై 02 ( ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో గల బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకున్నారనే కక్షతో యాజమాన్యం అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు జేసీఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జేసీఎల్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొని ప్రసంగించారు. చుక్క రాములు మాట్లాడుతూ చాలా ముఖ్యమైన సమస్య మీద కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 1926 ట్రేడ్ యూనియన్ చట్టం ఉన్నప్పుడే, ఇంకా అది రద్దయి లేబర్ కోడ్స్ వచ్చినప్పటికీ, ఆ చట్టం ప్రకారమే కార్మికులు చట్టబద్ధంగా యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వమే అవకాశం ఇచ్చి, లేబర్ డిపార్ట్మెంట్ చట్టబద్ధంగా యూని యన్ పెట్టుకోవచ్చని చెప్పి సర్టిఫికెట్ కూడా ఇచ్చిందన్నారు. యాజమాన్యానికి తాము చట్ట ప్రకారం యూనియన్ ఏర్పాటు చేసుకున్నామని, కంపెనీలో ఏమైనా సమస్యలు ఉంటే చట్టబద్ధంగా చర్చించుకుందామని ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేశామని అన్నారు. అయితే యాజమాన్యం యూనియన్‌ను గుర్తించకుండా, సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా, యూనియన్‌లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐదుగురు కార్మికులను పని లేదనే పేరుతో ఇతర ప్లాంట్లకు బదిలీ చేస్తామని చెప్పి అకారణంగా చర్యలు తీసుకుందని ఆరోపించారు. గతంలో ఇలాంటి బదిలీల ఆనవాయితీ ఏదీ లేదని, దేశవ్యాప్తంగా 120 కంపెనీలు ఉన్నా ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి కార్మికులను బదిలీ చేసే పద్ధతి లేదని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో నివసిస్తూ అక్కడే పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి కారణం లేకుండా బదిలీ





చేయడం వెనుక సమాధానం లేదన్నారు. ఈ బదిలీలను నిలిపివేయాలని సంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు వినతిపత్రాలు అందజేశామని, అక్కడ ఆందోళనలు నిర్వహించామని, కలెక్టర్‌తో పాటు అధికారులకు పలుమార్లు సమస్య వివరించినప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. చట్టం ప్రకారం కార్మికులకు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు ఉందని, యూనియన్ పెట్టుకున్న కారణంగా కార్మికులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్‌గా చట్టం పేర్కొంటుందని అన్నారు. అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్ అంటే చట్టవ్యతిరేక చర్య అని స్పష్టం చేశారు. మేనేజ్మెంట్ చట్టవ్యతిరేకంగా అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్నప్పటికీ లేబర్ డిపార్ట్మెంట్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సంగారెడ్డి డిప్యూటీ కమిషనర్, జేసీఎల్, కమిషనర్ ఆఫ్ లేబర్ ఎందుకు యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చేయడం లేదని ప్రశ్నించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బదిలీకి వెళ్లలేదనే కారణంతో కార్మికులను తొలగించడం చట్టబద్ధమా అని ప్రశ్నించారు. ఛార్జ్‌షీట్ ఇచ్చి బదిలీ అయిన చోటుకు వెళ్లలేదని ఉద్యోగం నుంచి తొలగించడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో లేబర్ కోడ్స్ పూర్తి స్థాయిలో అమలులోకి రాలేదని, లేబర్ డిపార్ట్మెంట్ రూల్స్ కూడా ఇంకా ఆమోదం పొందలేదని, పాత కార్మిక చట్టాలు అమల్లో ఉన్నప్పుడే ఈ పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. ఇక మార్గం లేక కార్మికులు ప్రత్యక్ష కార్యాచరణకు దిగారని, ఇప్పటికే 22 రోజులుగా సమ్మెలో ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ యాజమాన్యం కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తూ, మంచి నీటి వ్యాపారం చేస్తూనే యూనియన్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశంలో తమ కంపెనీల్లో ఎక్కడా యూనియన్ లేదని, ఇక్కడ కూడా యూనియన్ ఉండదని, గుర్తించబోమని, రద్దు చేస్తామని యాజమాన్యం చెప్పడం కార్మిక చట్టాల ప్రకారం నేరమని, ఇది అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్ అని అన్నారు. లేబర్ కమిషనర్ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి కార్మికులకు న్యాయం చేయాలని, కార్మిక శాఖ కార్మికుల కష్టాలను పరిష్కరించేందుకే ఉందని, యాజమాన్యం కార్మికులపై దాడి చేస్తుంటే శాఖ కార్మికుల పక్షాన నిలవాలా, యాజమాన్యాల పక్షాన నిలవాలా అనేది ఆలోచించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, కొత్త కంపెనీలు రావడం మంచిదేనని, అయితే వచ్చిన కంపెనీలు కార్మికులను దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. అనేక రూపాల్లో నిరసనలు, ఆందోళనలు చేపట్టినా యాజమాన్యం బరితెగించి వ్యవహరిస్తోందని, ఈ యాజమాన్యానికి కళ్లెం వేయాల్సిన అవసరం ఉందన్నారు. యాజమాన్యం చర్యలు తప్పని ప్రకటించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకొని సమ్మెకు పరిష్కారం చూపేందుకు లేబర్ డిపార్ట్మెంట్ వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో రాష్ట్ర కార్యాలయానికి వచ్చామని, లేబర్ కమిషనర్ స్వయంగా జోక్యం చేసుకుని యాజమాన్యాన్ని పిలిపించి సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. పోరాటంలో ఉన్న కార్మికులపై కోర్టుల నుంచి ఇంజంక్షన్లు తెచ్చి మరింత ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, సమస్యను పరిష్కరించకుండా కార్మికులపై ఒత్తిడి తీసుకురావడం వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే అందుకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాము ప్రజాస్వామ్య, శాంతియుత పద్ధతుల్లోనే నిరసన వ్యక్తం చేస్తున్నామని స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ ఇంటర్నేషనల్ సంస్థ దేశవ్యాప్తంగా వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తోందని, అయితే కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకుంటే వేతనాలు పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతో యూనియన్ ఏర్పాటునే అడ్డుకునే కుట్ర చేస్తోందని ఆరోపించారు. సీఐటీయూ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడుతుందని, తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న కార్మికులను ఆదుకోవాలని, సమస్యను పరిష్కరించేందుకు లేబర్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకోవాలని ఈ ధర్నా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని చుక్క రాములు తెలిపారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ మాట్లాడుతూ బిస్లరీ కార్మికులు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని. కార్మికులకు అండగా సిఐటియు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బిస్లరీ యూనియన్ అధ్యక్షులు అతివేల మానిక్ జిల్లా కమిటీ సభ్యులు రాజు సుధాకర్ నాయకులు తలారి శ్రీనివాస్ మల్లేష్ విట్టల్ బిస్లరీ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి నాయకులు నాగరాజు నవీన్ అజయ్ ప్రవీణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు..

## సీబీఎస్ఈలో త్రిభాష విధానం

న్యూఢిల్లీ : జాతీయ విద్యా విధానం 2020 అమలులో భాగంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ( 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త త్రిభాషా విధానాన్ని అమలు చేయనుంది. ఈ మేరకు భాషా విద్యకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యార్థుల్లో బహుభాషా నైపుణ్యాలను పెంపొందించడం, భారతీయ భాషల పట్ల అవగాహన పెంచడం, విద్యను మరింత ఆచరణాత్మకంగా తీర్చిదిద్దడం ఈ విధానం ప్రధాన లక్ష్యమని బోర్డు వెల్లడించింది. కొత్త నిబంధనల ప్రకారం విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. వీటిలో కనీసం రెండు భారతీయ భాషలు తప్పనిసరిగా ఉండాలి. మూడవ భాష భారతీయమైనా లేదా విదేశీ భాషైనా కావచ్చు. అయితే మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలై ఉండాలి. 2026-27 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కొత్త త్రిభాషా విధానం వర్తించదు. వారు ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారమే రెండు భాషలతో తమ విద్యను పూర్తి చేయవచ్చు. అదనంగా మూడవ భాషను తీసుకోవాల్సిన అవసరం లేదు. 2026-27లో 9వ తరగతిలో చేరే విద్యార్థులందరూ మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. ఇప్పటికే రెండు భారతీయ భాషలను చదువుతున్న విద్యార్థులు తమ మూడవ భాషగా ఇంగ్లీష్, ఫ్రెంచ్ లేదా ఇతర భాషలను ఎంచుకోవచ్చు. ఒక భారతీయ భాష, ఒక విదేశీ భాష చదువుతున్నవారు మాత్రం మూడవ భాషగా తప్పనిసరిగా మరో భారతీయ భాషను ఎంపిక చేసుకోవాలి. రెండు విదేశీ భాషలను చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక మినహాయింపు కల్పించినప్పటికీ, అదనంగా ఒక భారతీయ భాషను తప్పనిసరిగా నేర్చుకోవాల్సి ఉంటుంది.

**మూడవ భాషకు బోర్డు పరీక్ష ఉండదు....** 9వ తరగతి విద్యార్థులకు మూడవ భాషకు సంబంధించిన మూల్యాంకనం పాఠశాల స్థాయిలోనే నిర్వహించబడుతుంది. 10వ తరగతికి చేరుకున్న తర్వాత కూడా ఆ భాషకు సంబంధించి బోర్డు పరీక్ష ఉండదని స్పష్టం చేసింది. దీనికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, అధ్యయన





సామగ్రిని అందించనున్నాయి. ప్రస్తుతం 6, 7, 8వ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో 9వ, 10వ తరగతులకు చేరుకున్నప్పుడు త్రిభాషా విధానం పూర్తిగా అమల్లోకి వస్తుంది. 2026-27లో 6వ తరగతి మరియు అంతకంటే తక్కువ తరగతుల విద్యార్థుల కోసం భవిష్యత్తులో మూడవ భాషకు సంబంధించిన బోర్డు పరీక్షను కూడా ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపింది.చట్టం-2016 ప్రకారం దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నారు. విదేశాల్లోని పాఠశాలల విద్యార్థులు, విదేశాల నుంచి భారతదేశానికి తిరిగి వచ్చే విద్యార్థులకు మూడవ భారతీయ భాష నుంచి మినహాయింపు ఇవ్వబడుతుంది. అలాగే తల్లిదండ్రుల బదిలీల కారణంగా రాష్ట్రాలు మారిన విద్యార్థులు తమ పాత భాషా విధానాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. కొత్త విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులు, పదవీ విరమణ చేసిన అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించింది. అలాగే ఆన్‌లైన్, హైబ్రిడ్ బోధన విధానాలను కూడా ఉపయోగించుకునేందుకు పాఠశాలలకు అనుమతి ఇచ్చింది. విద్యార్థులపై అదనపు పరీక్షల భారం మోపడం తమ ఉద్దేశం కాదని, భారతీయ భాషలతో వారిని అనుసంధానించి బహుభాషా నైపుణ్యాలను పెంపొందించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమనిస్పష్టం చేసింది.

## రెండు రాష్ట్రాలకు కొత్త సీఎంలు

న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం మంత్రి వర్గంలోనే కాదు.. మొత్తంగా బీజేపీలోనూ సంస్థాగత మార్పులు చేయనుంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల తర్వాత పార్టీలో అత్యంత కీలక చక్రం తిప్పుతున్న జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌ను ప్రస్తుత బాధ్యతల నుంచి పక్కన పెట్టే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. సుదీర్ఘ కాలంగా పార్టీ అంతర్గత వ్యవహారాలను, ఎన్నికల వ్యూహాలను శాసిస్తున్న ఆయనను తిరిగి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు పంపేందుకు తెరవెనుక ముమ్మర కసరత్తు జరుగుతోందని ఢిల్లీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

## పరిశ్రమల మనుగడకు పటిష్ట నీటి నిర్వహణే కీలకం

### - టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

### ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన"నీటి భద్రత - పారిశ్రామిక స్థిరత్వం" ఉన్నత స్థాయి సదస్సు "కు ముఖ్య అతిథిగా హాజరైన నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి జులై 02( ప్రజా కలం):

పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల కాపాడుకోవడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని 'ది పార్క్' హోటల్‌లో గురువారం జరిగిన "నీటి భద్రత - పారిశ్రామిక స్థిరత్వం'' ఉన్నత స్థాయి సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, నీటి భద్రత లేకపోతే శాశ్వత పారిశ్రామిక వృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే ప్రతి పారిశ్రామిక పార్కులోనూ జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానాన్ని, అధునాతన మురుగునీటి శుద్ధి ప్లాంట్లను



తప్పనిసరి చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత సిఎస్ ఆర్ నిధులను స్థానిక చెరువుల పునరుద్ధరణకు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వసతుల మెరుగుదలకు కేటాయించాలని ఆమె పిలుపునిచ్చారు. భూగర్భ జలాలు పడిపోతున్న ప్రస్తుత తరుణంలో పరిశ్రమలు ఐఓటీ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ వంటి స్మార్ట్ సాంకేతికతను ఉపయోగించుకుని నీటి వృధాను, లీకేజీలను అరికట్టాలని సదస్సులో పాల్గొన్న నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా పారిశ్రామిక ప్రతినిధులు, పర్యావరణ నిపుణులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని పారిశ్రామిక నీటి నిర్వహణపై విస్తృతంగా చర్చించారు.

# బాలుడిని తల్లిదండ్రులకు అప్పజెప్పిన జీడిమెట్ల పోలీసులు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) గత నెల 20న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో మూడు సంవత్సరాల బాబు నిఖిల్ అనే బాబు కిడ్నాప్ గురైనట్లు వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ కేసు నమోదు చేయడం జరిగింది. ఆ తర్వాత సీసీ కెమెరాల ఆధారంగా నేరస్తుల కోసం విచారించిన క్రమంలో షేక్ మహబూబ్ అలీ అనే వ్యక్తి ఆ బాబుని తీసుకొని



జీడిమెట్ల పోలీస్ స్టేషన్ రావడం జరిగింది. అతని విచారించగా రెండు రోజుల క్రితం నాకు ఈ బాబు దొరికాడు సికింద్రాబాద్ అని చెప్పాడు. కానీ పూర్తిస్థాయిలో విచారిస్తే అతని 20వ తారీకు తీసుకోవడం జరిగింది. ఆ ఫొటోస్ ను ఆధారంగా చేసుకుని సికింద్రాబాద్ రైల్వే పోలీసులను సంప్రదించగా ఈఫోటో చూపిస్తే ఆ బాలుడు కిడ్నాప్ గురైనట్లు చెప్పడం కిడ్నాప్ అయినా బాలుడు తల్లిదండ్రులకు వీడియో కాల్ చేసి చూపియ్యగా వారు కూడా ఈ బాబు వాళ్ళ బాబాయ్ అని చెప్పడంతో ఆ బాబును గురువారం తల్లిదండ్రులకు అప్పచెప్పడం జరిగింది. ఎవరైతే అనుమానించడంలో అతన్ని జీడిమెట్ల పోలీస్ కి సికింద్రాబాద్ రైల్వే పోలీస్ కి హ్యాండ్ ఓవర్ చేయడం జరిగింది. తదుపరి విచారణ తర్వాత చట్టరీత్యా వారిపై సికింద్రాబాద్ రైల్వే పోలీసులు చర్యలు తీసుకుంటారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

### మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణా రెడ్డి

మహేశ్వరం, జులై 02, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ లో బూత్ లెవెల్ ఆఫీసర్ ప్రదీప్ బి ఎల్ ఏ ప్రదీప్ (బి ఎల్ ఏ )సర్ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణా రెడ్డి కి ఎన్యూమరేషన్ ఫార్మ్ ను అందజేశారు. తీగల కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఓటర్ల జాబితా



ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ప్రతి ఒక్క ఓటరు తమ వివరాలను ఆన్లైన్లోనే సరి చూసుకోవచ్చు ఓటు హక్కు కోల్పోయిన వారు ఓటు హక్కును పొందవచ్చు సర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉన్న సవరణ ప్రక్రియను అందరూ ఉపయోగించుకోవాలని ఓటర్ జాబితాలో ఉన్న పేరు మార్పులను చిరునామా మార్పులను అన్ని క్షుణ్ణంగా పరిశీలించి చూసుకోవాలని బి ఎల్ ఓ ఆఫీసర్లకు సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పడం ఖాయం

### -రాష్ట్ర బిజెపి నాయకులు కోలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, జులై 02, (ప్రజా కలం)

రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ చురుకు గా కొనసాగుతుంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ లు బుజాలు ఎందుకు



తడుము కుంటున్నాయని రాష్ట్ర బిజెపి నాయకులు కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు బంగ్లాదేశ్, రోహింగ్యాల ఓట్లతో పాటు మజ్లిస్ తో చేతులు కలిపి డబల్, ట్రిబుల్ ఓట్లు నమోదుతో అధికారమును కొనసాగిస్తూ ఇప్పుడు దేశం సమాజం కోసం దేశ సురక్షిత పనులు చేస్తుంటే జీర్ణించుకోలేక బీజేపీ పై విషం చిమ్మడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రజలు అందరూ వీరి డ్రామాలను గమనిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు బుద్ధిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కోలన్ శంకర్ రెడ్డి అన్నారు.

# గజ్వేల్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు పేరిట ప్రత్యేక పూజలు

గజ్వేల్:02జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నారపరాజు రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన




సందర్భంగా గురువారం గజ్వేల్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోత్రనామాల అర్చన, పుష్పార్చన నిర్వహించి, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో నారపరాజు రామచంద్రరావు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత విజయవంతంగా కొనసాగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్,గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నాల్గవ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ ముదిరాజ్,బుద్ధ మహేందర్, చెప్యాల వెంకట్ రెడ్డి,ఉప్పల మధుసూదన్,నాయిని సందీప్ కుమార్, నత్తి శివకుమార్, నాగు ముదిరాజ్,అత్తిలి రవి,విద్యాకర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) చెరువుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గురువారం ప్రగతి నగర్‌లోని నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సర్కిల్ పరిధిలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణతో పాటు వాటి పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తుర్క చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పత్తికుంట చెరువు, మేడికుంట చెరువు, అంబీర్ చెరువు అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం సర్కిల్ పరిధిలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. కొత్త వీధిదీపాల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టంగా చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. 2బీహెచ్‌కే గృహ సముదాయాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజల్లో అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను కోరారు. నిజాంపేట సర్కిల్ అభివృద్ధికి సంబంధించిన ప్రతి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఈసందర్భంగా స్పష్టం చేశారు. ఈసమావేశంలో నిజాంపేట సర్కిల్ ఉప కమిషనర్ షబ్బీర్ అలీ, డిప్యూటీ తహశీల్దారు ఉమామహేశ్వర రెడ్డి, ఇరిగేషన్ డిఈ రూప్ లాల్, వీరారెడ్డి, ఎఈ రవి, ఇంజనీరింగ్ శాఖ, జలమండలి శాఖ అధికారులు, నిజాంపేట కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ లో జేఆర్ ధాబా సీజ్

### అక్రమ మద్యం విక్రయాల ఆరోపణలు నిజమని తేలడంతో మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు..



గజ్వేల్ :02 జులై (ప్రజా కలం ప్రతినిధి ) ప్రజ్ఞాపూర్ పరిధిలోని జేఆర్ ధాబాను మున్సిపల్ అధికారులు సీజ్ చేసి మూసివేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో గత నెల జూన్ 15న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు,గజ్వేల్ పోలీసులు సంయుక్తంగా ధాబాపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు.అనంతరం జేఆర్ ధాబాపై తగిన పరిపాలనా చర్యలు తీసుకోవాలని ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.పోలీసుల నివేదిక ఆధారంగా మున్సిపల్ కమిషనర్ విచారణ చేపట్టారు. విచారణలో ఆరోపణలు నిజమని నిర్ధారణ కావడంతో జేఆర్ ధాబాను సీజ్ చేసి మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ధాబాను సీజ్ చేసి మూసివేశారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.






# ఘన వ్యర్థాల నిర్వహణే స్వచ్ఛ గ్రామాలకు పునాది.

సిద్దిపేట ప్రజాకలం జూలై 02.

గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏపీవో జనార్ధన్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక చెత్త వర్గీకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో చెత్తను నాలుగు రకాలుగా వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీకి అందించాలని సూచించారు. తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపవచ్చన్నారు. శానిటరీ చెత్తను ప్రత్యేకంగా ప్యాక్ చేసి అందించాలని, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, బ్యాటరీలు, గడువు ముగిసిన మందులు వంటి ప్రత్యేక చెత్తను సాధారణ చెత్తలో కలపకుండా వేరు చేయాలని తెలిపారు. చెత్త వర్గీకరణ వల్ల గ్రామాల్లో పరిశుభ్రత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, అంటువ్యాధుల నివారణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దివ్య కృష్ణ, ఉపసర్పంచ్ వీరేశ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా పనిచేయాలి:జోస్నా శివారెడ్డి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన ధ్యేయంగా పనిచేయాలని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి పేర్కొన్నారు. గురువారం జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ పాఠశాలను ఆమె సందర్శించారు. ఈసందర్భంగా సియుఆర్ఈ నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సియుఆర్ఈ నిధులతో చేపడుతున్న పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, స్కావెంజర్ నిధులు, సియుఆర్ఈ నిధులు, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వంటి కార్యక్రమాలు



అమలవుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమం గణనీయంగా మెరుగుపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేవుని భూములను కాపాడడం మన అందరి బాధ్యత

### -చైర్మన్ చింతల రామకృష్ణ

భుదాన్ పోచంపల్లి జులై 2 ( ప్రజా కలం )

శ్రీ రాజగోపాల స్వామి దేవస్థాన భూమిని దేవుని మాన్యాలు అన్యాక్రాంతం అయ్యినందున గురువారం రోజు ఇంద్రియాల గ్రామ పరిధిలో



గల దేవుని మాన్యాలు దేవస్థాన కమిటీ చైర్మన్ చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో మండల సర్వే అధికారి సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవాదాయ ధర్మదాయ శాఖ మండల ఇంచార్జి వెంకట్ రెడ్డి బృందం పర్యటించి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అన్యాక్రాంతమైన దేవుని భూములను వదిలిపెట్టేది లేదు అక్రమంగా కబ్జాలో ఉన్నవారిని త్వరలోనే తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ఎర్ర చిన్న నారాయణ, ఎర్ర శంకరయ్య,జింక సత్యనారాయణ,పావిరాల లింగస్వామి,మొగిలిపాక శ్రీనివాస్,భీమగోని ఉండటి ప్రసాద్, శనిగరం ఐలయ్య, ఉడుతల రామకృష్ణ,తాడూరి పరమేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ( CMRF) చెక్కులను పంపిణీ చేసిన డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్యం రీత్యా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వెంకట్రావు, లావణ్య, మోహన్, శంకర్ నాయుడు, స్వరూప తదితరులు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం మొత్తం రూ.3.50 లక్షల విలువైన సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను కూన శ్రీనివాస్ గౌడ్ షాపూర్ నగర్ లోని నివాసంలో బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. బాధితులు తమకు ఆర్థిక చేయూత అందించిన ప్రభుత్వానికి, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, సిహెచ్ బుచ్చిరెడ్డి, మోతే శ్రీనివాస్ యాదవ్, షాకీర్, రఘు గౌడ్, వెంకట్ రెడ్డి, శంకర్ గౌడ్, చోటు బాయ్, లక్ష్మణ్, కనకరాజు, రాకేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కమ్మర్‌పల్లి మండలంలో పాఠశాలల ఆకస్మిక తనిఖీ

## - విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) జూలై 02: వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థలు, కేజీబీవీలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. కమ్మర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి రాజా గంగారం, మండల విద్యాశాఖాధికారి (MEO) నేర ఆంధ్రయ్య సంయుక్తంగా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంతో పాటు మారుతీ నగర్, కొనసముందర్, బషీరాబాద్ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.

పాఠశాల భవనాల పటిష్టత, తరగతి గదుల భద్రత, తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాల వంటి మౌలిక వసతులను నిశితంగా తనిఖీ చేశారు.

అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వంటశాలల పరిశుభ్రత, నిల్వ ఉంచిన బియ్యం, నిత్యావసరాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు పోషకాలతో కూడిన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని, భోజనశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని వంట సిబ్బందికి, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 33 మండలాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన సమస్యలపై సమగ్ర నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వర్షాకాలంలో చిన్నపాటి సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్థానిక సర్పంచ్, ఎంపీడీవోల సహకారంతో పరిష్కరించుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సదాశివ్, ప్రధానోపాధ్యాయుడు మధుపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థలపై దాడి చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు పోలీస్ కమిషనర్ హెచ్చరిక

### -విద్యాసంస్థల బంద్ కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవు
### -విద్యాసంస్థల అనుమతి లేకుండా విద్యార్థి సంఘాలు ప్రవేశించరాదు

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) జూలై 02: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని గల అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టాన్ని కొన్ని విద్యార్థి సంఘాలు తమ చేతిలోనికి తీసుకోని , స్కూల్స్ ,కాలేజీలలో ప్రవేశించి అలజడి సృష్టించడం జరుగుతుంది. ఏవో కొన్ని వసతులు లేవని,పుస్తకాలు అమ్ముతున్నారనే కారణాలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని , విద్యాసంస్థలను ఇబ్బందులకు బెదిరింపులకు పాల్పడుతున్నారని వివిధ సమస్యలపై విద్యాసంస్థల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని అలాంటి వారిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్. హెచ్చరించడం జరిగింది. డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశపూర్ మరియు బర్దిపూర్ శివారులోని నారాయణ విద్యాసంస్థ పై అక్రమంగా ప్రవేశించి




అక్కడ కుర్చీలు ,ఫ్లెక్సీలు మొదలగునవి ధ్వంసం చేయగా వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది.

వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని చందూరు మండలంలో శ్రీ సాయి విద్యాలయం స్కూల్లో యాజమాన్యం అనుమతి లేకుండా ప్రవేశించి సిబ్బందిని బెదిరిస్తూ పిల్లలను భయాందోళనకు గురి చేస్తూ కొన్ని వస్తువులను ధ్వంసం చేసినందుకు క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ రెండు కేసులలో వున్నవారు గతంలో కూడా కేసులు ఉన్నట్లయితే వారిపై అదనపు కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుంది. విద్యాసంస్థలకు సంబంధించినటువంటి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిపై సంబంధిత జిల్లా అధికారులకు లేదా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సమస్యలపై అధికారులకు నిబంధన ప్రకారం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. అంతేకానీ విద్యార్థి సంఘాల పేరు చెప్పుకొని పాఠశాలలో ఇబ్బందికర వాతావరణ సృష్టించవద్దని , విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగిస్తూ వారికి అసౌకర్యం కలిగించకూడదని సూచించారు చట్టాన్ని తమ చేతుల్లోనికి తీసుకొని విద్యాసంస్థల నిర్వాహకుల నిర్వహణకు ఆటంకం కలిగిస్తే బాధ్యులపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని అలాంటి వ్యక్తులపైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సుప్రీం కోర్టు గైడెన్స్ ప్రకారం స్కూల్స్ , కాలేజీలు ఎవరు కూడా బంద్ చేయించరాదు , అలా విద్యాసంస్థలను బంద్ చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

## అధికారులకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 02: నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని మోర్తాడ్ మండలం గాండ్లపేట్ వద్ద వరద కాలువ (ఫ్లడ్ ఫ్లో కెనాల్) మరమ్మతు పనులు దాదాపు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో, మిగిలిన చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, రివర్స్ పంపింగ్ ద్వారా కాలువను నింపి ఆయకట్టు గ్రామాల రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) లాల్ సింగ్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవల దెబ్బతిన్న వరద కాలువ మరమ్మతు పనులు పూర్తయినప్పటికీ, సబ్‌కాంట్రాక్టర్ల మధ్య నెలకొన్న స్వల్ప వివాదాన్ని ఈ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ప్రశాంత్ రెడ్డి, సంబంధిత కాంట్రాక్టర్లతో వెంటనే చర్చించి ఒకటి రెండు రోజుల్లో సమస్యను పూర్తిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, అవసరమైతే తాను కూడా ప్రధాన కాంట్రాక్టర్లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రాబోయే వారం నుంచి పది రోజుల్లోపు రివర్స్ పంపింగ్ విధానం ద్వారా వరద కాలువకు నీటిని తరలించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. వరద కాలువపై ఏర్పాటు చేసిన తూములు, స్లూసుల ద్వారా నియోజకవర్గంలోని కాలువ పరిధి గ్రామాల చెరువులు నింపడంతో పాటు రైతులకు సాగునీరు అందించే ఏకైక ఆధారం ఈ కాలువేనని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు తక్షణమే నివేదికలు పంపి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈఈని సూచించారు. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)లో 15.2 టీఎంసీల నీటి నిల్వ ఉందని, ఎగువనున్న బాబ్లీ ప్రాజెక్టు నుంచి 14 గేట్లు ఎత్తి 5.2 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఈఈ లాల్ సింగ్ ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ప్రశాంత్ రెడ్డి, ఎస్సారెస్పీ నుంచి గానీ, అవసరమైతే రివర్స్ పంపింగ్ ద్వారా గానీ వరద కాలువను పూర్తిగా నింపి ఈ సాగు సీజన్‌లో రైతులకు ఎలాంటి సాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా బీర్ల ఫౌండేషన్

బొమల రామారం జులై 2( ప్రజా కలం )

ఆలేరు నియోజవర్గంలోని బొమ్మలరామారం మండలం, నాగినేనిపల్లి గ్రామానికి చెందిన నమిలే పెద్దమ్మ, మరియు గడ్డం ఇబ్రహీం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం రోజున వారి దశదిన కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి జంగారెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తూ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు మరియు నాగినేనిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు కలిపి రూ. 10,000 నగదు (ప్రతి కుటుంబానికి రూ. 5,000 వేల రూపాయల చొప్పున) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి జంగారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె యాదగిరి, నాగినేనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భోగా కల్పన వెంకటేష్, బొమ్మలరామారం మండల యూత్ కాంగ్రెస్



అధ్యక్షులు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, ఇప్పలపల్లి స్వామి,ఇప్పలపల్లి మల్లేష్ ,బొమ్మగల స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# కమ్మర్‌పల్లి మండలంలో మితిమీరిన మద్యం అక్రమ విక్రయాలు

## : చర్యలు శూన్యమంటున్న స్థానికులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 02: నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో కల్లు డిపోలు, వైన్స్ దుకాణాలు, మరియు అనుమతి లేని బెల్ట్ షాపుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మండలంలోని కొన్ని గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, ఉదయం 9:00 గంటలకే తెరుచుకొని బహిరంగంగానే విక్రయాలు సాగిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వ్యవహారాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**మామూళ్ల మత్తులో అధికారులు?**

గ్రామాల్లో అనుమతి లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపులపై అధికారుల తనిఖీలు నామమాత్రంగానే ఉన్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు కల్లు డిపోలు, వైన్స్ షాపుల నిర్వాహకుల నుంచి అధికారులకు నెలవారీ వసూళ్లు (మామూళ్లు) అందుతున్నాయనే ఆరోపణలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.

**కల్తీ కల్లు భయం.. ఆరోగ్యాలు విలవిల!**

మరోవైపు, మండలంలోని కొన్ని ప్రాంతాల్లో కల్తీ కల్లు విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయనే ప్రచారం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కల్తీ కల్లు సేవించడం వల్ల ప్రాణాపాయం కలగడమే కాకుండా, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, కల్లు నమూనాలు సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.




**కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మహిళల ఆవేదన:**

గ్రామగ్రామాన అనుమతి లేని బెల్ట్ షాపులు వెలియడం వల్ల యువత, కూలీలు మద్యానికి బానిసవుతున్నారని మహిళలు కన్నీరు మున్నీరవుతున్నారు. దీనివల్ల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, గృహహింస మరియు సామాజిక సమస్యలు రోజురోజుకూ అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో ప్రజలు ఇప్పటికే అధికారులకు అనేకమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని వారు వాపోతున్నారు.

**కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్:**

ఈ నేపథ్యంలో, కమ్మర్‌పల్లి మండలంలోని కల్లు డిపోలు, వైన్స్ దుకాణాలు, బెల్ట్ షాపులపై ఉన్నతాధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై మరియు వారికి సహకరిస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదుచేసుకోవాలి

## బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ



బొమ్మలరామారం జులై 2 (ప్రజా కలం )

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రజలు బీఎల్ఓలకు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చీర సత్యనారాయణ అన్నారు. గురువారం రోజున మండలంలోని మర్యాల,చౌదర్ పల్లి,పిల్లి గుండ్ల తండా,మాచన్ పల్లి అనంతరం పలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు గ్రామంలో పర్యటించారు.ప్రతి ఒక్కరూ అధికారులకు తమ వివరాలను అందజేసీ, తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటిచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.స్థానిక ఓటర్లతో మాట్లాడి ఫారాలు అందాయా లేదా అని ఆరా తీశారు. బి ఎల్ వో తో మాట్లాడుతూ ఏ ఒక్క ఓటు కూడా జాబితాలో మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాజేష్ పైలెట్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దాసరి సూర్య ప్రకాష్ రెడ్డి, ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మైలారం సుదర్శన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యంజాల కళ, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్, శ్రీనివాస్ నాయక్, నాయకులు తిరుమల కవిత, సునీత, పుష్ప, ఫకీరు సంగీత, శ్రీరాముల నాయక్, రాజు నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి నగర్ 'ఒకరోజు-ఒక వార్డు'లో అధికారుల నిర్లక్ష్యంపై కమిషనర్ శ్రీజన ఆగ్రహం!

## - డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీపై తీవ్ర అసహనం

నిజాంపేట, జూలై 2 (ప్రజాకాలం ప్రతినిధి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ ఎన్టీఆర్ పార్కులో గురువారం 'ఒకరోజు-ఒక వార్డు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. శ్రీజన పాల్గొని, స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

కాలనీల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను సైతం ప్రజలు నేరుగా కమిషనర్ దృష్టికి తీసుకురావడంపై ఆమె తీవ్రంగా స్పందించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ తీరుపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ శ్రీజన మాట్లాడుతూ.. "స్థానిక కాలనీల్లోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో కనీస చొరవ చూపడం లేదు. ప్రజలు ఇన్ని ఇబ్బందులను నా దృష్టికి తెస్తున్నారంటే.. మీరు క్షేత్రస్థాయిలో అసలు పర్యటించడం లేదని స్పష్టంగా అర్థమవుతోంది" అంటూ డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీని నిలదీశారు. తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.




ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీజన వెంట జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో ప్రగతి నగర్ కాలనీవాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు

హైదరాబాద్, జులై 2 (ప్రజాకలం) :

జులై 7న నిర్వహించనున్న 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల



అధ్యక్షుడు బండారి సాయి మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు కేశపాగ రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ మాట్లాడారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం నాలుగు దశాబ్దాలుగా నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని కూడా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ ఆయన నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సమావేశంలో రామకృష్ణ, కూతాడి సంపత్, రాజు, అభిషేక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులా?

## - ఇది ప్రజాస్వామ్యమా... లేక నిర్బంధ రాజ్యమా?:

## - టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి




మహేశ్వరం, జులై 02, (ప్రజా కలం)

ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అణచివేత రాజకీయాలకు పాల్పడుతోందని, ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూడటం అత్యంత దుర్మార్గమని టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, ఉద్యమ నాయకుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను, పార్టీ నాయకులను అర్ధరాత్రి వేళల్లో ముందస్తుగా, అక్రమంగా గృహ నిర్బంధాలు మరియు అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనరెట్ కందుకూరు పి.ఎస్ పరిదిలోని బాచుపల్లిలోని తమ నివాసగృహం లో పాండురంగా రెడ్డిని తెల్లవారుజామున అక్రమ అరెస్టును నిరసిస్తూ విలేఖరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ సాగుతున్న ఈ నిర్బంధ పాలనపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... “తెలంగాణ సిద్ధాంతం కోసం, స్వరాష్ట్రం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వంచిస్తోంది. ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఇప్పుడు ‘ఉద్యమకారుల గుర్తింపు కమిటీ’ పేరుతో కాలయాపన చేయడం సరికాదు. ఉద్యమకారులకు ఇస్తామన్న ఇంటి స్థలాలు, ఇతర హామీలు మరియు హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా ఆందోళనలు, నిరసనలు చేస్తుంటే.. సహించలేక ఖాకీలను ప్రయోగించి అక్రమ అరెస్టులు చేయించడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతోంది. ఎన్నికల నాడు ఓట్ల కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకోమంటే.. ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేయడమేనా ప్రజా పాలనా విధానం? ప్రజా సమస్యలపై, ఉద్యమకారుల ఆవేదనపై గళమెత్తితే సంకెళ్లు వేసి భయభ్రాంతులకు గురిచేస్తారా? ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కి, హక్కుల కోసం పోరాడే వారిపై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య వ్యతిరేకం. ప్రభుత్వం ఇప్పటికైనా అణచివేత ధోరణిని వీడి, తక్షణమే కాలయాపన చేయకుండా ఉద్యమకారులందరికీ ఇచ్చిన ఇండ్ల స్థలాల హామీని, ఇతర వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని కప్పాటి పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను, ఉద్యమకారులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# చర్చలకు పిలిచి అక్రమ అరెస్టులా..?

## -హరీష్ రావుకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జులై 02, (ప్రజా కలం)

చర్చల పేరుతో బీఆర్ఎస్ నాయకులను పిలిచి అక్రమ అరెస్టులకు పాల్పడిన రాష్ట్ర



ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని మాజీ మంత్రి హరీష్ రావు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జీవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలను అణిచివేసే చర్యలు తగవని, చర్చలకు ఆహ్వానించి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తో పాటు మహేశ్వరం నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాలు, పట్టణాల్లో కుక్కల

# స్వైరవిహారం



### - నియంత్రణ విషయమై కోర్టు ఆదేశాలు బేఖాతరు
### - దాడులతో ప్రజలకు తప్పని ఇబ్బందులు

ఇచ్ఛాపురం : జిల్లాలో వీధికుక్కల సంఖ్య పెరిగి పోయింది. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడికక్కడ సంచరిస్తూ.. ప్రజలపై దాడి చేస్తున్నాయి. దీంతో చాలామంది ఆస్పత్రుల పాలవుతున్నారు. కుక్కలను చూస్తేనే భయాందోళన చెందుతున్నారు. కుక్కల విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధికుక్కల సంరక్షణకు పట్టణాల్లోని ప్రతివార్డులో సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు కొన్నాళ్ల కిందట ఆదేశించింది. అక్కడ వాటికి ఆహారం ఇవ్వాలని సూచించింది. కానీ జిల్లాలో అటువంటి సన్నాహాలు లేవు. శ్రీకాకుళం కార్పొరేషన్, ఇచ్ఛాపురం, పలాస–కాశీబుగ్గ, ఆమ దాలవలస మునిసిపాలిటీల్లో ఎక్కడా కుక్కలను నియంత్రిస్తున్న దాఖలాలు లేవు. జిల్లాలో ఎన్ని వీధి కుక్కలు ఉన్నాయో కూడా అధికారులకు తెలియని దుస్థితి. జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 2 వేల మంది వరకూ కుక్కకాటు బాధితులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి ప్రతినెల 200 నుంచి 300 మంది కుక్కకాటు బాధితులు వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

**ఎన్నో ఘటనలు...** ఈ నెల 25న పాతపట్నం మేజర్ పంచాయతీ అచ్యుతాపురంలో జనావాసాల్లోకి వచ్చిన చుక్కల దుప్పి.. వీధికుక్కల దాడిలో మృతి చెందింది. దాహార్తి తీర్చుకునేందుకు చుక్కల దుప్పి రాగా.. వీధికుక్కలు దాడి చేసి చంపేశాయని గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు తెలిపారు.

ఈ నెల 26న టెక్కలి మేజర్ పంచాయతీలో శుక్రవారం సాయంత్రం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాసనగర్, ఆర్టీసీ కాంప్లెక్స్, పాతజాతీయ రహదారి, కొడాలి జంక్ష న్, తెంబూరు రోడ్డు జంక్షన్.. ఇలా పలు ప్రాంతా ల్లో 25 మందిపై దాడి చేసింది. కుక్కకాటు బాధితులను స్థానికులు టెక్కలిలోని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. వైద్యచికిత్స అనంతరం వారు కోలుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇచ్ఛాపురం మునిసిపాలిటీ గొల్లవీధిలో కుక్కల దాడికి గురై ఐదుగురుకి తీవ్ర గాయాలయ్యాయి. ఇలా ప్రతీ వార్డులో కుక్కల బెడద రోజురోజుకి పెరుగుతున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. పలుమార్లు మునిసిపల్ సాధారణ సమావేశాల్లో మాజీ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోతోందని వాపోతున్నారు.

**జీవోనే.. నిధులు లేవు..** కుక్కలు, పందుల నియం త్రణ విషయంలో ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం కావడంతో 2020 డిసెంబరు 30న వైసీపీ సర్కార్ ఒక జీవో జారీ చేసింది. వీధికుక్కల నియంత్రణ బాధ్యత స్థానిక సంస్థలకు అప్పగించింది. కానీ ఎటువంటి నిధులు మాత్రం కేటాయించలేదు. లైసెన్స్‌లు లేని జంతువుల నియంత్రణకు సరికొత్త మార్గదర్శకాలిచ్చింది. కుక్కలు, పందులు పెంచు కోవాలంటే అనుమతులు తప్పనిసరి చేసింది. అనుమతి లేకుండా పెంచితే వాటి యజమా నులకు రూ.500 అపరాధ రుసుం విధించాలని ఆదేశాలిచ్చింది. అప్పటికీ నిబంధనలు ఉల్లంఘిస్తే రోజుకు రూ.250 చొప్పున జరిమానా విధించాలని పేర్కొంది. లైసెన్స్ జారీ, రెన్యువల్ బాధ్యతల స్థానిక సంస్థలకు అప్పగించింది. యాంటీరేబిస్ వ్యాక్సిన్ వేసుకున్నట్టు, పూర్తి ఆరోగ్యంతో ఉన్నట్టు ధ్రువీకరణ పత్రాలు పొంది ఉండాలని స్పష్టం చేసింది. కానీ జిల్లాలో ఇవెక్కడా అమలవుతున్న దాఖలాలు లేవు. జిల్లావ్యాప్తంగా లక్ష వరకూ కుక్కలు ఉంటాయన్నది ఒక అంచనా. అయితే పశుసంవర్ధక శాఖ వద్ద సరైన గణాంకాలు లేకపో వడం విచారకరం. దాదాపు ఏ ప్రభుత్వ ఆస్పత్రి రికార్డులు చూసినా కుక్కకాటు బాధితులు నెలలో పదుల సంఖ్యలో ఉంటున్నారు. కానీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలతోనైనా వాటిని నియంత్రించాలని కోరుతున్నారు. సరుబుజ్జిలి మండలం నందికొండ గ్రామంలో పిచ్చికుక్క దాడిలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మూడు ఆవులు కూడా కుక్కకా టుకు గురై గాయపడ్డాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైంది

## -టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

హైదరాబాద్, జులై 2 ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ శాంతియుతంగా భూపోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల పై లాఠీలు ఝుళిపించి, వారి నెత్తురు చిందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. రాష్ట్రములో ఉద్యమకారులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా బాగుపడలేదని, ఈ ప్రభుత్వం కూడా బాగుపడదని మండిపడ్డారు. ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో తలపెట్టిన భూపోరాటంలో పాల్గొన్న తనను పోలీసులు అమానుషంగా అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారని వివరించారు. స్టేషన్ నుంచి విడుదలైన తర్వాత ఆమె పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలైనా హామీలు శూన్అని ఏద్దేవా చేశారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఎన్నో ఆశలు చూపిందని ఆమె గుర్తు చేశారు. ప్రతి ఉద్యమకారు నికి గుర్తింపు కార్డులు, పెన్షన్లు, అమరవీరుల కుటుంబాలకు చేరదీత, 250 గజాల ఇళ్ల స్థలం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏళ్ళు గడుస్తున్నా ఒక్క గజం స్థలం ఇవ్వలేదని స్పష్టం చేశారు. అమర వీరులను ఆదుకోలేదు, గుర్తింపు కార్డులూ ఇవ్వలేదు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంను నిలదీస్తే..నెత్తురు చిందేలా కొట్టడం ఈ ప్రభుత్వ అరాచకత్వానికి అద్దం పడుతోంది అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహిళలను ఈడ్చుకెళ్లడానికి ఏ పోలీస్ మ్యానువల్ ఒప్పుకుంటుంది?

ఉద్యమకారులకు అండగా నిలబడేందుకు తమ పార్టీకి చెందిన ఆడబిడ్డలందరం కలిసి భూపోరాటంలో పాల్గొన్నామని కవిత తెలిపారు. కనీసం తాము మాట్లాడుతామని, సహకరిస్తామని మొరపెట్టుకున్నా వినకుండా పోలీసులు అత్యంత క్రూరంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల్లో మహిళలని చూడకుండా రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి అమానుషంగా అరెస్ట్ చేశారని కవిత ఆరోపించారు. మహిళలను అగౌరవపరుస్తూ, ఈడ్చుకెళ్లాలని ఏ పోలీస్ మ్యానువల్‌లో ఉందో ముఖ్యమంత్రి, రాష్ట్రంలోని మహిళా మంత్రులు, మంత్రివర్గం, డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను దారుణంగా ఈడ్చుకెళ్లినందుకు పోలీసులకు ఏమైనా అవార్డులు ఇస్తారా? ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు, కనీస మాట ముచ్చట కూడా ఉండదా? అని ఆమె ప్రశ్నించారు. మహిళల పట్ల పోలీసులు ఎంత అనాగరికంగా ప్రవర్తించారో వీడియోలు చూస్తే స్పష్టమవుతుందని పేర్కొన్నారు.

మాట ఇచ్చే ముందు ఆలోచించుకోవాలి–కవిత

ఇచ్చిన హామీలను అమలు చేసే ధైర్యం, చిత్తశుద్ధి లేనప్పుడు అసలు ప్రజలకు ఎందుకు మాట ఇచ్చారని కవిత కాంగ్రెస్ పాలకులను నిలదీశారు. మాట ఇచ్చే ముందే ఆలోచించుకోవాలి. ఇప్పుడు అడిగితే ఇంత దారుణంగా దాడి చేస్తారా? ఉద్యమకారులను మోసం చేస్తుంటే మేము చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం తక్షణమే కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి, ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ఏ విధంగా నెరవేరుస్తుందో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెక్రటేరియేట్ ముట్టడి చేసిన కానిస్టేబుల్ అభ్యర్థులకు కూడా ప్రభుత్వం ఏం న్యాయం చేస్తుందో చెప్పాలన్నారు. మూసీ,



మెట్రో అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పడం పక్కనబెట్టి, ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

విపక్షాల మౌనంపై ఆశ్చర్యం..

న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమనకు కవిత స్పష్టం చేశారు. ఉద్యమకారులపై ఇంత దారుణంగా లాఠీచార్జ్ జరిగితే బీఆర్ఎస్, బీజేపీ వంటి పార్టీల నాయకులు ఎందుకు ఖండించడం లేదు, ఎందుకు ప్రశ్నించడం లేదని కవిత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తెలంగాణ రక్షణ సేన మద్దతుగా నిలిచినంత మాత్రాన వారు ఉద్యమకారులు కాకుండా పోతారా? అని విమర్శించారు. ఉద్యమకారుల పక్షాన తాము మొదటి పోరాటాన్ని ప్రారంభించామని, వారికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు తమ పోరాటం నిరంతరాయంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన ఈ దాష్టీకానికి భవిష్యత్తులో కచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com